



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






సంపుటి :04 సంచిక : 367 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ ఆగస్టు 08 శుక్రవారం 2025




## కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వం: పొన్నం ప్రభాకర్

**-బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామన్న పొన్నం ప్రభాకర్**
**-ముస్లింల పేరుతో అడ్డుకోవడం సరికాదని వ్యాఖ్య**
**-ఉత్తరాదిన అనేక రాష్ట్రాల్లో బీజేపీని బీసీలు తిరస్కరించారన్న పొన్నం**

బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ధర్నా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జిల్లాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. ధర్నా శిబిరానికి ఢిల్లీలోని పలువురు పార్టీ పెద్దలు తరలి వచ్చారు.
కాసేపటి క్రితం ఢిల్లీలో మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వబోమని అన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లుపై తీర్మానం చేసే సందర్భంలోనే కిషన్ రెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పి ఉంటే... ఆరోజు చర్చ జరిగేదని చెప్పారు. ఆ బిల్లు చట్ట రూపం దాల్చి, గవర్నర్ ఆమోదంతో ఢిల్లీకి వచ్చిన తర్వాత... ముస్లింల పేరుతో దాన్ని అడ్డుకోవడం సరికాదని అన్నారు. కిషన్ రెడ్డిని కూడా బహిరంగ చర్చకు ఆహ్వానించదలుచుకున్నామని చెప్పారు.
లోక్ సభ ఎన్నికల్లో చావుతప్పి కన్ను లొట్టబోయిన చందంగా బీజేపీ గెలిచిందని పొన్నం ఎద్దేవా చేశారు. ఉత్తరాదిన అనేక రాష్ట్రాల్లో బీజేపీని బీసీలు తిరస్కరించారని చెప్పారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఓటమి ఖాయమని జోస్యం చెప్పారు.

# నేతన్నలకు 50 ఏళ్లకే పెన్షన్:



**-మంగళగిరిలో 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు-ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు**
**-చేనేత కార్మికులకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తామని ప్రకటన-రాజధాని అమరావతిలో చేనేత మ్యూజియం ఏర్పాటుకు హామీ**
**-మరమగ్గాలకు సబ్సిడీలు, ఉచిత విద్యుత్ యూనిట్ల పెంపు -ప్రభుత్వ నిర్ణయాలతో 93 వేల కుటుంబాలకు ప్రయోజనం**

చేనేత కార్మికులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేస్తూ, వారికి 50 ఏళ్ల వయసు నుంచే పెన్షన్ అందించాలని నిర్ణయించినట్లు కీలక ప్రకటన చేశారు. నేతన్నలు చిన్న వయసులోనే అనారోగ్యాల బారినపడుతున్నందునే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు చేనేతలే ప్రతీకలని ముఖ్యమంత్రి కొనియాడారు. వారి ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని పెన్షన్ వయసును తగ్గించినట్లు వివరించారు.గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగిన 11వ జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతిలో చేనేత వస్త్ర వైభవాన్ని చాటిచెప్పేలా ఒక ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక ఉపాధి కల్పిస్తున్న చేనేత రంగానికి తమ ప్రభుత్వం ఎప్పుడూ మద్దతు ఇస్తుందని తెలిపారు. గతంలో 55,500 మంది కార్మికులకు రూ. 27 కోట్ల రుణాలు అందించామని, 90,765 కుటుంబాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు.ఈ మద్దతును మరింత విస్తరిస్తూ మరమగ్గాల కార్మికులకు కూడా ప్రభుత్వం అండగా నిలుస్తుందని చంద్రబాబు ప్రకటించారు. మరమగ్గాలకు 50 శాతం సబ్సిడీతో రూ. 80 కోట్లు కేటాయిస్తున్నామని, వారికి ఈ నెల నుంచే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో దీనిని 500 యూనిట్లకు పెంచుతామని హామీ ఇచ్చారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93 వేల చేనేత, మరమగ్గాల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, సవితతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, చేనేత సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత వారానికి ఒక్కసారైనా చేనేత వస్త్రాలు ధరించాలి



జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేత కార్మికులకు శుభవార్త చెప్పింది. చేనేత రంగానికి అండగా నిలుస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఇందులో భాగంగా చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు ఆయన ప్రకటించారు.గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, చేనేత కళ మన దేశ సంస్కృతికి, స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీక అని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో చేనేత రంగానికి లబ్ధి చేకూర్చేలా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ఉచిత విద్యుత్ పథకంతో పాటు, చేనేత సొసైటీల నుంచి ఆప్కో కొనుగోలు చేసే వస్త్రాలపై 5 శాతం జీఎస్టీ రాయితీ ఇవ్వాలని కూడా ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. దీనితో పాటు, కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం చేనేత రంగానికి అన్ని విధాలుగా ఊతమిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. చేనేత వస్త్రాల వాడకాన్ని పెంచేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపడతామని అన్నారు. రాష్ట్రంలోని యువత వారానికి ఒక్కరోజైనా చేనేత వస్త్రాలు ధరిస్తే, ఆ రంగంపై ఆధారపడిన వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. అసంఘటిత రంగాలలో కీలకమైన చేనేతను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని నగర ప్రజలకు విజ్ఞప్తి**

**అర్ధరాత్రి వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వెల్లడి**

**లోతట్టు ప్రాంతాల్లో తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం**

**రాష్ట్రంలోని పలు జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచన**

**ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు స్పష్టం**

హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్న నేపథ్యంలో, ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నగరంలో కురుస్తున్న కుండపోత వానలపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి, అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీ చేశారు.
హైదరాబాద్‌లో అర్ధరాత్రి వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినట్లు సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ, పోలీసు, ట్రాఫిక్, జలమండలి (హైడ్రా) అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ భారీ వర్షాలు



కురుస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రానున్న రెండు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున, అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. వర్షాలు, వరదల వల్ల ఏవైనా అనుకోని పరిస్థితులు ఎదురైతే, వాటిని ఎదుర్కొనేందుకు అధికారులు సర్వసన్నద్ధంగా ఉండాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆయన గట్టిగా సూచించారు.

# బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది... అందరి లెక్కలు సరిచేస్తాం: కేటీఆర్

**-రేవంత్ పాలన విచిత్రంగా ఉందన్న కేటీఆర్**
**-రాష్ట్రంలో భూముల విలువ పడిపోయిందని వ్యాఖ్య**
**-కేసీఆర్ అంటే రేవంత్ భయపడుతున్నారన్న రేవంత్**




రాబోయే రెండున్నరేళ్లలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని... అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పాలన విచిత్రంగా ఉందని... ఏం చేస్తున్నారో ఆయనకే అర్థం కావడం లేదని అన్నారు. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భూముల విలువలు పడిపోయాయని అన్నారు. బీఆర్ఎస్ పాలనా సమయంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ఐఏఎస్ అధికారులు రాజకీయాలు మాట్లాడటం సరికాదని అన్నారు. తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రుణమాఫీ విషయంలో రేవంత్ ప్రభుత్వం విఫలమయిందని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతుబంధును ప్రభుత్వం నిలిపివేస్తుందని చెప్పారు. కేసీఆర్ అంటే రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని... అందుకే ఢిల్లీలో కూడా కేసీఆర్ నే విమర్శిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన మంచి పనులను తమ పార్టీ కార్యకర్తలు ప్రజలకు చెప్పలేకపోయారని... అందుకే ఓడిపోయామని చెప్పారు. కేసీఆర్ ను మళ్లీ సీఎం చేసుకునేందుకు అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు

# నేడు పేటలో రాష్ట్ర జనసేన నేత ప్రజా నాయకులు తోట నగేష్ జన్మదిన వేడుకలు

## -పట్టణంలోని బృందావనంలో ఆయన స్వగృహం వద్ద

## -ఆత్మీయ అభిమాన గణం ఆనందోత్సాహాల నడుమ కన్నుల పండువగా జన్మదిన వేడుకలకు చురుగ్గా ఏర్పాట్లు

అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట :రాష్ట్ర జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా హృదయ నేత, రాజకీయ దురంధరుడు,అపర చాణుక్యుడు, అజాతశత్రువు,ప్రజా సమస్యలతో పోరాడే నిరంతర రాజకీయ ప్రయాణికులు తోట నగేష్ జన్మదినోత్సవాలనుఅసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పాయకరావుపేటపట్టణంలో గల బృందావనంలో ఆయన స్వగృహం వద్ద ఆత్మీయ అభిమాన గణం ఆనందోత్సాహాల నడుమ శుక్రవారం ఉదయం
కన్నుల పండువగా నిర్వహించేందుకు బందు,మిత్రుల, అభిమానగణం అన్ని ఏర్పాట్లు చేశారు. అందరివాడు,అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, రాజకీయ దురంధరులు, అపర చాణక్యుడు, ఒక్కసారి కమిట్ అయితే మాట తప్పని మడమ తిప్పని మహానేత,అనుకున్న కార్యం నెరవేరేవరకు పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాడే నిరంతర కృషీవలుడు, ప్రజలే తనకు సర్వస్వంగా భావించే అనితర రాజకీయ ప్రయాణికుడు,ఆత్మీయ అభిమాన జన హృదయ నాయకులు తోట నగేష్
పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు.ఈ సందర్భంగా హాజరయ్యే అశేష అభిమాన గణం ఆనందోత్సాహాలు, ఆత్మీయుల నుంచి వెల్లువెత్తే అభినందనలు, శు భాకాంక్షల నడుమ ఈ ఉదయం జన్మదిన కేక్ కట్ చేస్తారని బందు మిత్రులగణం తెలిపారు.పేదల పెన్నిధి,అట్టడుగు వర్గాల ఆపద్బాంధవ్యులు,ప్రధానంగా కార్మికులు, కర్షకుల సమస్యలపై నిలబడి పోరాడే ధీరుడు,ఎవరికైనా కష్టమంటే క్షణాల్లో స్పందించే సహృదయులు తోట నగేష్ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలో గల బృందావనంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి చెట్టు వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.తాను జన్మించింది మండలంలోని గుంటపల్లి అయినప్పటికీ పాయకరావుపేట ప్రాంతీయ పక్షపాతిగా
నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేసే అభిమాన జననేత తోట నగేష్ ప్రతీ ఏటా జరుపుకునే జన్మదినోత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో అభిమానులు హాజరై సాంప్రదాయపద్ధంగా శు భాకాంక్షలు తెలియజేయడం ఆనవాయితీగా వస్తోంది.కళాశాల విద్యాభ్యాసకుడిగా పూర్తిగా 18 ఏళ్లు కూడా నిండకుండానే ఆనాటి కాలేజీ ఎన్నికలలో ఉద్యమాలే ఊపిరిగా నిలిచి పోరాడి కళాశాల విద్యార్థి సంఘం నేతగా కార్యకలాపాలు నెరిపిన ఘనత తోట సొంతం. ఆ తర్వాత ఆయన తన యుక్త వయసు ఆరంభంతోనే రాజకీయ పార్టీ కార్యకర్తగా యువ కాంగ్రెస్ పార్టీలోకి అరంగేట్రం చేశారు. ఆ తర్వాత నగేష్
టిడిపి,బిజెపి పార్టీలలో చేరి అధి నాయకత్వంతో కలిసి పనిచేసి పలు ప్రజా సమస్యల పరిష్కారానికి



కృషి చేశారు.
దరిమిలా సాధారణ ఎన్నికల ముందు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే.
ప్రజా సమస్యలపై నిరంతర కృషివలురు, ప్రాంతీయ అభివృద్ధి ప్రదాత అభిమాన జననేత తోట నగేష్ జన్మదినోత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో బందుగణం సహా ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు, స్నేహితులు హితులు,సన్నిహితులు శ్రేయోభిలాషులు హాజరవుతారని జననేత తోట నగేష్ జన్మదిన జన్మదిన వేడుకల నిర్వాహకులు తెలిపారు.

# నేతన్నల పెన్నిధి చంద్రన్న : ప్రత్తిపాటి

## - టీడీపీ పాలన నేతన్నలకు స్వర్ణయుగం : ప్రత్తిపాటి

## - నేతన్నలు తన ప్రాణసమానులన్న వ్యాఖ్యలకు లోకేశ్ కట్టుబడ్డారు : ప్రత్తిపాటి

## నేతన్నల ప్రతిభను మెరుగుపరిచేలా చంద్రబాబు పలుసంస్కరణలు ప్రవేశపెట్టారు

అక్షర విజేత చిలకలూరిపేట
“ మారుతున్న కాలానికి అనుగుణంగా తమ నేతపనితో ప్రజల మనసులు గెలుస్తూ, కష్టాన్ని నమ్ముకొని బతికే నేత కార్మికుల సంతోషమే ధ్యేయంగా కూటమిప్రభుత్వం పనిచేస్తోంది. నేత పనివార్ల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా టీడీపీ అనేక పథకాలు ప్రకటించింది. స్వర్గీయ ఎన్టీఆర్ పేదలకు జనతా వస్త్రాల పంపిణీ చేపట్టి..నేత కార్మికులకు చేతినిండా పని కల్పించారు. చంద్రబాబు పాలన నేతన్నలకు స్వర్ణయుగమనే చెప్పాలి. నేతన్నల పెన్నిధిగా నిలిచిన చంద్రబాబు.. వారిలోని ప్రతిభాపాటవాలను ప్రోత్సహించేదిశగా గతంలోనూ.. ఇప్పుడు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నేతన్నల జీవనోపాధి మెరుగుపరిచే దిశగా పలు సంస్కరణలు అమలు చేశారు. పనిభారంతో అనారోగ్యం పాలయ్యే నేత పనివార్లకు పింఛన్ అందిస్తున్నారు. కేవలం ఒక్క నేత కార్మికుల కోసమే చంద్రబాబు హాయాంలో 26 పథకాల వరకు అమలు చేయడం జరిగింది. వాటికి కొనసాగింపుగా 11 జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతన్నల సంక్షేమం కోసం రూ.5కోట్లతో థ్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. మగ్గాల నిర్వహణకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వినియోగానికి వెసులుబాటు కల్పించారు. చేనేత వస్త్రాలపై కేంద్రప్రభుత్వం విధించేజీఎస్టీని రాష్ట్రప్రభుత్వమే భరిస్తుందని నేతకార్మికులపై ఆ భారం పడనివ్వమని ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయరంగం తర్వాత అధికమందికి ఉపాధి కల్పిస్తున్న చేనేత రంగం సమస్యల పరిష్కారానికి, కార్మికుల సంక్షేమానికి తమప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్న ముఖ్యమంత్రి ప్రకటన నిజంగా అభినందనీయం.. సదా హర్షణీయం.
నేతన్నలు తనకు ప్రాణసమానులన్న వ్యాఖ్యలకు లోకేశ్ కట్టుబడ్డారు
రాష్ట్ర చేనేత ఉత్పత్తులకు 10 జాతీయ అవార్డులు లభించడంతో పాటు, అంతర్జాతీయ స్థాయిలో పలు ప్రశంసలు దక్కాయి. అందుకు కారణం నేతన్నల నైపుణ్యం.. సరికొత్త ఆలోచనలతో కూడిన కళంకారీ పనితనం. రాష్ట్రంలో లక్షల కుటుంబాలు నేత పనిపై ఆధారపడి బతుకుతున్నాయి. మంగళగిరి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, తన ప్రాంతంలోని నేతన్నల అభ్యున్నతికి అన్నివేళలా అండగా నిలుస్తున్నారు నేతన్నలు తనకు ప్రాణసమానులన్న



వ్యాఖ్యలకు కట్టుబడి అన్నివేళలా వారి సంక్షేమం...సంతోషం కోసం పనిచేస్తున్నారు. కరోనా సమయంలో ఉపాధిలేక బతుకుదెరువు కష్టమైన నేత కుటుంబాలకు నిత్యావసరాలు అందించారు. మంగళగిరి నేత కార్మికుల పనితీరుకు మచ్చుకైన వస్త్రాలను స్వయంగా ప్రధాని మోదీకి అందించిన లోకేశ్.. తన నియోజకవర్గం పరిధిలోని నేతన్నల సంక్షేమానికి అండగా నిలవాలని ప్రధానిని కోరారు. ప్రజాప్రతినిధులు విధిగా నేతవస్త్రాలు ధరించాలని చెప్పడం ద్వారా నేత పనికి మంచి గుర్తింపు లభించేలా చేశారు” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు

# జాబ్ మేళాతో నిరుద్యోగ యువత తమ కలల్ని సాకారం చేసుకోవాలి : ప్రత్తిపాటి.






అక్షర విజేత చిలకలూరిపేట
నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగపరుచుకొని, తమ కలలను సాకారం చేసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ సహకారంతో .. చిలకలూరిపేట నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీల సహకారంతో %-%12వ తేదీన మద్దిరాలలోని సాధినేని చౌదరయ్య కళాశాలలో జరిగే రాష్ట్రస్థాయి జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీయువకులు భారీ సంఖ్యలో హాజరై, తమ జీవితాలు చక్కదిద్దుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. గురువారం ఆయన తన నివాసంలో జాబ్ మేళా కరపత్రాల్ని ఆవిష్కరించి అధికారులు.. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ యంత్రాంగానికి, స్థానిక టీడీపీ నాయకులకు పలు కీలక సూచనలు చేశారు. అందరూ సమిష్టిగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని.. దూర ప్రాంతాల నుంచి నిరుద్యోగులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ప్రత్తిపాటి తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనే ప్రముఖ కంపెనీలు.. పరిశ్రమల యాజమాన్యం అర్హత కలిగిన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి, వారి జీవితాలను ఉన్నతమార్గంలో నడిపించాలని ప్రత్తిపాటి కోరారు. నియోజకవర్గ యువత చురుగ్గా ఉంటుందన్న ప్రత్తిపాటి.. తమ ప్రాంత వాసుల్ని ఎంపిక చేయడం వల్ల కంపెనీలకు మేలే జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటి, పోపూరి రాఘవయ్య, తుపాకుల అప్పారావు, దశరథ రామయ్య, చౌదరి, జిల్లా నైపుణ్యాధికారి ఈ.తమ్మజీరావు, ఆడిషన్ అధికారి రామాంజనేయులు, కోఆర్డినేటర్ సురేష్ తదితరులున్నారు.

# జావెలిన్ డే మీట్లో బంగారు పతకం సాధించిన ఏఎంజీ విద్యార్థి,,,,,



అక్షర విజేత చిలకలూరిపేట
, జాతీయ జావెలిన్ డే సందర్భంగా గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియం లో అతల్టిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు వారు నిర్వహించిన జావలిన్ డే పోటీలలో ఏఎంజీ హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్న హరి వెంకట అఖిల్ 16 సంవత్సరాల విభాగంలో పాల్గొని 37 మీటర్ల దూరం విసిరి ఉమ్మడి గుంటూరు జిల్లాలో బంగారు పతకాన్ని సాధించడం జరిగింది. ఈ క్రీడాకారున్ని అతల్టిక్స్ అసోసియేషన్ కార్యదర్శి జి శివప్రసాద్ బంగారు పతకాన్ని అందించడం జరిగినది. బంగారు పతకం సాధించిన హరి వెంకట అఖిల్ ను ఏ ఎం జి ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి హై స్కూల్ హెచ్ఎం కే కృపాదానం వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, రాజేషు మరియు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు అభినందించడం జరిగినది.

# కమ్మ నరసింహారావుచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, న మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత సాతులూరు
చిలకలూరిపేట నియోజకవర్గం, నాదెండ్ల మండలం, సాతులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కమ్మ నరసింహారావు ( యల్లమందయ్య) ఇటీవల మరణించడం జరిగింది, ఈరోజు వారింటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు లి
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు , షేక్ కరీముల్లా బండారుపల్లి సత్యం జవ్వాజి మదన్ , కందుల రమణ తదితరులు పాల్గొన్నారు...

# నూతన వధూవరులు వంశీ – రమ్య ను ఆశీర్వాదించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణం లోని, రాగన్నపాలెంకి చెందిన యర్రగుంట్ల నాగభూషణం కుమారుని వివాహ మహోత్సవానికి హాజరై, ఆ నూతన వధూవరులు వంశీ – రమ్య ను ఆశీర్వాదించి, వారికి వివాహ శుభాకాంక్షలు తెలియచేసిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

# సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంతో నేటికీ అందని పెన్షన్

## -పట్టించుకోని ఉన్నతాధికారులు.

అక్షర విజేత అరకులోయ.
మండలంలోని బస్కి పంచాయితీ దేవరాపల్లి గ్రామానికి చెందిన బాకా సుందరమ్మ వితంతు పెన్షన్ కోసం రెండు సంవత్సరాలుగా సచివాలయం సిబ్బందితో దరఖాస్తులు పెట్టుకున్న శూన్యమని బాక సుందరమ్మ విలేకరుల సమక్షంలో ఆవేదన వ్యక్తపరిచారు తన భర్త బాకా గోపన్న మరణించడంతో వితంతువు పింఛన్లు కోసం బస్కి గ్రామ సచివాలయంలో పలుదపాలుగా దరఖాస్తులు చేసిన అధికారులు పట్టించుకోలేదని బాగా సుందరమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. వితంతవు పింఛను కోసం సచివాలయం కార్యాలయం కు పలుమార్లు దరఖాస్తు చేసినా ప్రయోజనం శున్యమని, రెండేళ్ళు కావస్తున్నా పింఛను మంజూరు కాలేదని, ఆమె ఆవేదన వ్యక్త పరిచారు. ఎంపిడిఓ కార్యా లయం కి పిర్యాదు చేసినా కనీసం పట్టించుకోలేని పరిస్థితులు ఉన్నాయని మండలాధికారులే సమస్యలు పరిష్కరించకపోతే ఎవరు పరిష్కరిస్తారని ఆమె అన్నారు. తన భర్త కు వచ్చే పెన్షన్ పై భార్య భర్తలు ఆధారపడి జీవనం గడిపేవారని, భర్త చనిపోయాక పింఛన్ ఆగిపోయిందని దీంతో ఆమె కొత్త పెన్షన్ కు దరఖాస్తు పెట్టడం జరిగిందని అధికారులు నిర్లక్ష్యం కారణంగా పెన్షన్ మంజూరు కాలేదని ఆమె విలేకరుల ముందు తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి బాకా. సుందరమ్మకు పెన్షన్ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని సుందరమ్మ ఈ సందర్భంగా తెలియజేశారు.



# మెరుగైన పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిక్షణకు కృషి

## మురుగునీరు నిలబడకుండా కాల్వల్లో పూడికలు తీత

## ప్రజారోగ్య పరిరక్షణకు దోమల మందు పిచికారి-అధికారుల స్పందనపై ప్రజల హర్షం











అక్షర విజేత చిలకలూరిపేట

చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు కాదు.. సమస్యను ముందుగానే గుర్తించి ఆ సమస్యను పరిష్కరించటం విజ్ఞులైన అధికారుల పని. ఇప్పుడు ఈ దిశగానే మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు నేతృత్వంలో అధికారులు స్పందిస్తున్నారు. చిలకలూరిపేట పట్టణంలో గతంలో చిరుజల్లులకే పట్టణం జలమయమయ్యేదు. కాల్వల్లో మురుగు నీరు పారక రోజుల తరబడి లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు నిలబడి అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలి అసలే అంతంత మాత్రంగా ఉండే ప్రజారోగ్యం మరింతగా క్షీణించేది.మా సమస్యలు పరిష్కరించటం బాబు అని ప్రజలు అధికారుల చుట్టూ తిరిగినా చెద్దాం.. చూద్దాం అంటూ దాటవేయడం పరిపాటిగా మారేది. ఇదంతా గతం.

**ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రత్యేక చొరవతో**

ఇందుకు భిన్నంగా ప్రస్తుతం రాబోయే సమస్యను ముందుగానే గుర్తించి శరవేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక చొరవతో పెద్ద కాల్వపై ఉన్న అక్రమణలను తొలగించి, కాల్వల్లో సంవత్సరాలుగా పేరుకు పోయిన సిల్ట్‌ను తొలగించారు. వర్షాకాలానికి ముందే తరచు ముంపుకు గురి అవుతున్న ప్రాంతాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి మార్గాలు అన్వేషించారు. జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న ప్రధాన కాల్వలు శిధిల అవస్థకు చేరుకోవడం, పూడికలు ఏర్పడటంలో మురుగునీరు పారక లోతట్టు ప్రాంతాల్లో ఉన్న కాలనీలు నీట మునిగేవి. ఉదాహరణకు ప్రముఖ స్వచ్ఛంధ ఏఎంజీలో సైతం వర్షపు నీరు వచ్చి చేరటం సమస్య తీవ్రతకు అద్దం పెట్టింది. ఇటువంటి తరుణంలో ఈ కాల్వల్లో పూడికలు తీయించటం, శిధిలాలు తొలగించి , మురుగునీరు పారేలా చేయడంతో కొంతవరకు సమస్య పరిష్కారం అయ్యింది. పురుషోత్తమపట్నంలో ఇదే సమస్య తీవ్రంగా ఉండేది. అనేక కాల్వల్లో పూడికలు తీసే పరిస్తితి లేకుండా ఉండేది. రోడ్డు నుంచి ఓగేరువాగుకు వెళ్లే ప్రధాన కాల్వల్లో పూడికలు తీసి కొన్ని సంవత్సరాలు అవుతున్న తరుణంలో జేసీబీ ద్వారా అడ్డుగా ఉన్న పెద్ద బండరాళ్లు తొలగించి పూడికలు తీయించారు. ఆక్రమణలు తొలగించారు. దీంతో ముంపు సమస్య తప్పింది.

**ప్రజారోగ్య పరిరక్షణకు కృషి**

వర్షాలు కురిసినప్పుడు, వాతావరణ మార్పు కారణంగా వ్యాధులు విజృబించటం, దోమలు వ్యాప్తి చెందటం పరిపాటి. మురుగునీరు నిల్వ ఉండకుండా చూడటంతో పాటు, ఆ ప్రాంతాల్లో దోముల వ్యాప్తి చెందకుండా దోమల మందు పిచికారి చేస్తున్నారు. చేసే పని తూతూ మంత్రంలా కాకుండా పూర్తిస్థాయిలో కొనసాగేలా పారిశుధ్య అధికారులు, మేస్తులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిక్షణకు కృషి చేస్తున్న అధికారుల తీరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వేద స్కూల్లో అంతర్జాతీయ అబాకస్ దినోత్సవం












అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట స్థానిక వేద పాఠశాలలో అంతర్జాతీయ అబాకస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అబాకస్ విధి విధానాలను వాటిని ఉపయోగించు పద్ధతులను రీతులను ఉపాధ్యాయుల శిక్షణతో విద్యార్థిని విద్యార్థులు గణిత పద్ధతులను అవలీలగా చేసి అందరిని సంభ్రమాశ్చర్యాలకు గురి చేశారు. సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి పెర్సీ స్వరూప విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అబాకస్ విద్యార్థులలో అంతర్దృష్టి మరియు ఊహాశక్తిని పెంచుతుంది .అలాగే వారిలో విజువలైజేషన్ వంటి నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది .అబాకస్ అనేది గణిత అవగాహనను పెంచి అభిజ్ఞాన నైపుణ్యాలను మరియు మెరుగైన ఏకాగ్రత పెంచుతుంది అనడంలో ఎటువంటి సందేహము లేదు అన్నారు. అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సత్య దీప్తి విద్యార్థులను ఉద్దేశించి బేసిక్ విద్యలో భాగంగా అబాకస్ ద్వారా గణిత విద్యా బోధన పిల్లలలో గణితము పట్ల ఆసక్తిని కలుగ చేయడంలో అలాగే త్వరితగతిని క్యాలిక్యులేషన్ సాధించటం జరుగుతుంది .నేడు కంప్యూటర్లు క్యాలిక్యులేటర్లు రోజువారి గణనములలో వాడుతున్నా అబాకస్ పరికరం యొక్క ప్రత్యేకత తగ్గలేదు .ఇది 6 నుండి 14 సంవత్సరాల మధ్య పిల్లల్లో మంచి జ్ఞాపక శక్తిని పెంచడానికి గణితము పట్ల అవగాహనను మెరుగుపరుస్తుంది. ఇది పిల్లలలో నాడీ సంబంధాలను ప్రేరేపిస్తుంది .జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి ఉపకరిస్తుంది. అబాకస్ ను జెస్సి డిల్సన్ రాసిన క్లాసిక్ టెక్ట్స్ డి అబాకస్ కస్ దాదాపు 40 సంవత్సరాల క్రితం ప్రచురించబడింది. అబాకస్ జపనీస్ వారు సోరోబన్ అనే పేరుతో, చైనీస్ వారు సువాన్పాన్ ,రష్యన్ స్కోటీ అనే విధానాలను రూపొందించారని తెలియజేస్తూ విద్యార్థులకు మరొకసారి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసఫ్ విద్యార్థులకు అంతర్జాతీయ అబాకస్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అబాకస్ తో క్యాలిక్యులేషన్ చాలా . త్వరితగతిన చేయుట లో ఉపాధ్యాయుల శిక్షణ విద్యార్థులకు ఎంతో ఉపకరిస్తుంది అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ డేనియల్ అంతర్జాతీయ శుభాకాంక్షలు తెలియజేస్తూ అబాకస్ ఉపయోగించే విధానాన్ని సులువుగా వాటిని అర్థం చేసుకునే పద్ధతులను తెలియజేశారు. గణిత విధులను నిర్వహించడానికి రాడ్లు లేదా పొడవైన కమ్మీల వెంట కౌంటర్లను జారడం ద్వారా ఉపయోగించే గణన సాధనం . దీనితో కూడికలు తీసివేతలు ,గుణకారము మరియు భాగాహారం యొక్క ప్రాధమిక విధులను లెక్కించడంతోపాటు అబాకస్ క్యూబిక్ డిగ్రీ వరకు మూలాలను కూడా లెక్కించగలరు .అబాకస్ అనేది గణనకు మ్యాన్యువల్ సహాయంతో చేసేది కానీ అబాకస్ స్వయంగా లెక్కించదు .అబాకస్ పిల్లలను నైపుణ్యాన్ని మరియు ఊహాశక్తిని పెంచుతుంది ఈ పద్ధతి చిన్నతనంలోనే నేర్పినట్లైతే అద్భుతమైన ప్రతిభా పాటవాలను సాధించటం సులభతరం అవుతుంది . అబాకస్ కు రాత పనిముట్లు మరియు కాగితం లేకపోయినప్పటికీగణన చేయడం లో ఎంతో ఉపయుక్తమైనది .ఈనాటికీ దీనిని రష్యా చైనా ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాలలో వ్యాపారులు ఉపయోగిస్తూ ఉన్నారు. విద్యార్థులందరికీ మరొకసారి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆపరేషన్ డైరెక్టర్ జోసఫ్, ప్రిన్సిపాల్ డేనియల్, ఉపశాఖాధిపతి శ్రీలక్ష్మి, మరియు గణిత ఉపాధ్యాయులు ,ఇతర బోధనా సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కిట కిటలాడిన షాపింగ్ మాల్స్



అక్షర విజేత గోపాలపట్నం:: గోపాలపట్నం లొ గురువారం షాపింగ్ మాల్స్ అన్ని కొనుగోలు దారులుతొ కిటకిట లాడాయి, శుక్రవారం శ్రావణ శుక్రవారం కావడంతొ బట్టల షాపులు నుండి బంగారం దుకాణాల వరకూ చిన్న చిన్న గాజుల షాపులు అన్నీ కిట కిట లాడాయి, దీంతొ గోపాలపట్నం ప్రధాన రహదారి జనంతొ కలకల లాడాయి,ధరలు చూస్తె ఆకాశాన్ని అంటాయి,చామంతులు డజను యాబై రూపాయలు,పావు కేజీ రెండువందల వరకు అమ్మారు,తప్పదుకదా అంటూ అమ్మలక్కలు కనుగోలు చేసారు,గతంలొ వెయ్యి రూపాయలు పెడితె అమ్మవారికి కాసు లభ్యమయ్యేదని ఈ సంవత్సరం రెండువేల ఐదువందలు పెడితెగాని కాసు కొనె అవకాశం లేకుండా పోయిందనీ కోనుగోలు దారులు వాపోయారు, శ్రావణ శుక్రవారం తరువాత రోజె రాకి పౌర్ణమి కావడంతో గోపాలపట్నం ప్రధాన రహదారి మహిళలతొ కళ కళ లాడింది.

# సాహితీవేత్త రవీంద్రనాథ్ ఠాగూర్ చిరస్మరణీయుడు..

?

## -గ్రంథాలయాధికారి దివానపు నారాయణరావు

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : భారతదేశ తొలి నోబెల్ బహుమతి గ్రహీత, మానవతావేత్త, జాతీయ గీతం జనగణమ సృష్టికర్త, చిత్రకారుడు వ్యాసకర్త నాటక, నవల రచయిత విశ్వ కవి, సాహితీవేత్త రవీంద్రనాథ్ ఠాగూర్ చిరస్మరణీయుడని మర్రిపాడు గ్రంథాలయాధికారి దివానపు నారాయణరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన మర్రిపాడు శాఖ గ్రంథాలయంలో గురువారం నాడు ఠాగూర్ 84 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకోవడం జరిగింది. అనంతరం ఆయన జీవిత విశేషాలను సాహితీ రంగంలో ఆయన చేసిన కృషి సేవలను కొనియాడారు. ఠాగూర్ రచించిన గీతాంజలి కావ్యానికి 1913లో నోబెల్ బహుమతి లభించిందని, ఆసియా ఖండంలోనే మొదట నోబెల్ బహుమతి పొందిన వ్యక్తిగా పేరుగాంచారని తెలిపారు. రచయిత గానే కాకుండా బాలల కోసం విశ్వ భారతి విశ్వవిద్యాలయం శాంతినికేతన్, విద్యార్థులు విభిన్న కళలు నేర్చుకొనుటకు కళాభవన్ స్థాపించారని గుర్తు చేశారు. వాల్మీకి ప్రతిభ, చిత్రాంగద, ప్రకృతి ప్రతీక, కచ దేవయాని, ముక్త ధార శరదోత్సవ్ మొదలగు నాటకాలే కాకుండా మతాలు వేరైనా పరస్పర స్నేహంతో కలిసిమెలిసి ఉండాలని సాంఘిక ప్రయోజనం కోసం గోరా నవలను రచించారని తెలిపారు. 1896లో కలకత్తా కాంగ్రెస్ సదస్సు లో బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతరం గేయాన్ని ఆలపించి గాయకుడిగా ప్రసిద్ధి చెందారని, ఠాగూర్ రచించిన జనగణమన గీతాన్ని భారత రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ 1950 జనవరి 24వ తేదీన జాతీయగీతంగా ప్రకటించారని తెలిపారు. కార్యక్రమంలో తపాలా శాఖ సబ్ పోస్ట్ మాస్టర్ ప్రణయ్, పాఠకులు మద్దిపాటి శ్రీనివాసులు, గంగినేని వెంకటేశ్వర్లు, గంగినేని రాములు, కన్నె మరకల రమణయ్య తదితరులు పాల్గొన్నారు




# గాంధీ సత్రం పాలకమండలి సభ్యునిగా దంతులూరి వెంకట శివరామకృష్ణంరాజు....



అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని పట్టణంలో గాంధీ సత్రం నూతన పాలకమండలి సభ్యునిగా అవకాశం కల్పించిన మాజీ మంత్రివర్యులు యనమల రామకృష్ణుడు , స్థానిక శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ యనమల దివ్య కు కృతజ్ఞతలు ఈ సందర్భంగా దంతులూరి వెంకట శివరామ కృష్ణంరాజు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా గాంధీ సత్రం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానన్నారు. అలాగే పార్టీ బలోపేతానికి తోడ్పడతానన్నారు. ఈ పదవితో నాపై మరింత బాధ్యత పెట్టిన పార్టీకి ఎప్పుడూ రుణపడి ఉంటాను అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన,శక్తి యాప్ వలన లాభాలు,రోడ్డు భద్రత నియమాలు మొదలగు వాటి పై కాలేజీ ప్రధానోపాధ్యాయులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వివరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి. శ్రీనివాసరావు ఐపిఎస్ ..










అక్షర విజేత పల్నాడు జిల్లా

ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల మేరకు పలనాడు జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాసరావు ఐపిఎస్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు పల్నాడు జిల్లా వ్యాప్తంగా హాజరు అయిన కాలెజి ప్రధానోపాధ్యాయులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...

**మాదక ద్రవ్యాల వినియోగం - మానవ మనుగడకు హానికరం**

ఈ కార్యక్రమం ద్వారా యువతలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన పెంపొందించడమే ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

ఈ అవగాహన కార్యక్రమంలో విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేసి వారి సేవలను వినియోగించుకొననున్నట్లు తెలిపారు.

కళాశాలలో విద్యార్థుల ప్రవర్తన, నడవడిక, చదువు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా అవగాహన ఉండాలని, ప్రస్తుత సమాజంలో యువత చాలా తేలికగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని,వీరిలో 15 నుంచి 30 సంవత్సరాల వయస్సు వారు ఎక్కువగా ఉంటున్నారని, వారు గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటు పడి మానసిక నియంత్రణ కోల్పోయి తమ వ్యసనాలను తీర్చుకోవడానికి నేర పవృత్తి వైపు మళ్ళి నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, కావున తల్లిదండ్రులు - ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా 370 ఈగల్ క్లబ్స్ ను ఏర్పాటు చేసినట్లు, కావున తమ తమ పరిసరాలలో గంజాయి,మాదక ద్రవ్యాలను ఎవరైనా వినియోగించిన లేదా విక్రయించిన సదరు సమాచారాన్ని దగ్గరలోని పోలీస్ వారికి గాని, 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని తెలిపారు.

**శక్తి యాప్ ఉపయోగాలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బాలికల మహిళల భద్రత కొరకు శక్తి యాప్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

ఈ యాప్ మహిళలు భద్రత కొరకు ప్రత్యేకంగా రూపొందించినట్లు, అత్యవసర సమయంలో మహిళలు శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ వినియోగం గురించి తెలియజేశారు.

శక్తి ఎస్ ఒ ఎస్ యాప్ యొక్క ఉపయోగాలు

బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ గురించి ఎస్ ఓ ఎస్ యాప్ నందు తెలియపర్చవచ్చని తెలిపారు.

శక్తి యాప్ ఉపయోగాల గురించి బాలికలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం కొరకు శక్తి బృందాలు స్కూలు, కాలేజీలలో కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.

**రోడ్డు భద్రత నియమాలు**

ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు ఆగస్టు నెల మొత్తం ఎన్ఫోర్స్ మెంట్ డ్రైవ్ లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, హై స్పీడ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, బ్లాక్ స్పాట్స్ గుర్తింపు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రస్తుత సమాజంలో వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు.

మైనర్లు వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నట్లు,కావున వారికి ఎట్టి పరిస్థితులలో వాహనాలు ఇచ్చి ప్రోత్సహించరాదని తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రమాదాలు జరిగి చనిపోతున్న వారిలో ఎక్కువమంది హెల్మెట్ వాడకపోవడమే అని తెలిపారు.ఇవే కాకుండా విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు తీసుకోవలసినటువంటి చర్యలు, వారికి తెలియజేయవలసిన సూచనల గురించి వివరించారు.

కాలెజి ప్రధానోపాధ్యాయులతో కలిసి పోలీసు అధికారులు డ్రగ్స్ వద్దు బ్రో ప్లకార్డులను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడ్మిన్ ఎస్పీ జె వి.సంతోష్ మహిళా పోలీస్ స్టేషన్/ నరసరావుపేట సబ్ డివిజన్ ఇంచార్జ్ డిఎస్పి

ఎం.వెంకటరమణ , శక్తి టీం మహిళా ఎస్సైలు, సిబ్బంది మరియు పల్నాడు జిల్లా డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్స్ డి సునీత ,డీ ఐ ఈ ఓ

ఎం నీలావతి దేవి గారు మరియు జిల్లాలోని కళాశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి

**-చేనేత కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా .సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి .డి.ఎస్.పి భార్గవి**



అక్షర విజేత ఎమ్మిగనూరు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి చేనేత జాతీయ సంపదగా కొనసాగుతోందన, చేనేత అద్భుతమైన కళ అని, చేనేత కళాకారులు అందమైన డిజైన్లతో, రంగు రంగుల వస్త్రాలను సృష్టించి తరతరాలుగా అందిస్తున్నారని ప్రశంసించారు. దీని వెనుక కష్టం ఎంతో ఉందని, అయినా కూడా ఈ వృత్తిలో కొనసాగడం అభినందనీయం అని కలెక్టర్ తెలిపారుటెక్స్టైల్ పార్ట్స్ కొరకు గుర్తించిన 77 ఎకరాల్లో ప్రత్యేకంగా చేనేత సంక్షేమం కోసం 22 ఎకరాలను కేటాయించి, డిపిఆర్ సిద్ధం చేయడం జరిగిందన్నారు.ఇందులో రూ.6 కోట్లతో ఏపీఐఐసి ఆధ్వర్యంలో రోడ్లు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. టిడ్కో గృహాల వద్ద ఒక ఎకరాలో వీవర్ శాల ను ఏర్పాటుచే సేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. చేనేత కార్మికులు స్వయం సహాయక సంఘాలు గా ఏర్పడితేనే చాలా సౌకర్యాలు, లబ్ధి చేకూరనున్నందున సంఘాలుగా ఏర్పడాలని కలెక్టర్ సూచించారు.ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చేనేతకు పూర్వవైభవం తెచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని దేశ చరిత్రలో చేనేత పురిగా నిలిపిన మహానుభావుడు పద్మశ్రీ మాచాని సోమప్ప అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి చేనేత మగ్గాలు, చేనేత వర్గానికి, చేనేత కళాకారులకు ఒక సొసైటీని ఏర్పాటుచేసి, సొసైటీ ద్వారా అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. పోగు పోగుని దగ్గరకు చేసి ఒక అగ్గిపెట్టెలో చీరని ఇమిడ్చే విధంగా నేసే సామర్థ్యం ఉన్న మీరు చేనేత కార్మికులు కాదు చేనేత కళాకారులని ఎన్నోసార్లు చెప్పడం జరిగిందన్నారు.చీర ఎమ్మిగనూరు లో నేసి గద్వాల పేర్లేసుకోవడం జరుగుతోందన్నారు. ఈ పరిస్థితిని మార్చి పూర్వ వైభవం తీసుకొని వచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 77 ఎకరాలు టెక్స్టైల్ పార్కు కొరకు కేటాయిస్తే, అందులో 22 ఎకరాలు కేవలం చేనేత మగ్గాల కోసం కేటాయించడం జరిగిందన్నారు. ఎమ్మిగనూరులో మగ్గం వేసే 1800 మంది చేనేత కళాకారులు కుటుంబాలకు కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ 1800 మంది కూడా రానున్న రోజుల్లో అతి త్వరలోనే గతంలో లాగానే సొసైటీలు నిర్మించుకోబోతున్నామన్నారు. రాబోయే రోజుల్లో మన సొసైటీల ద్వారా టెక్స్టైల్ పార్కు లో 22 ఎకరాలలో 100 కోట్ల రూపాయలతో పైలట్ ప్రాజెక్టు మొదలు పెట్టబోతున్నామన్నారు. తద్వారా కొత్త మగ్గాలు, ఫ్రేమ్ మగ్గాలు, లేటెస్ట్ మగ్గాలు తెప్పిస్తామన్నారు. కొత్త ఎక్విప్మెంట్తో, కొత్త రకంగా, కొత్త డిజైన్లతో ఎమ్మిగనూరు బ్రాండ్ తో మార్కెటింగ్ చేయనున్నామని తెలిపారు.. చేనేతలకు బ్రహ్మాండంగా పని కల్పించడమే కాకుండా ఆర్థికంగా కూడా బలోపేతం చేసే విధంగా ఈ టెక్స్టైల్ పార్క్ ఉండబోతుందన్నారు. శివన్న నగర్ లో కట్టిన టిడ్కో ఇళ్లను చేనేత కళాకారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. పోతామన్నారు. టిడ్కో ప్రాంగణంలో ఒక్క ఎకరాలో వీవర్ శాల ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. అదే విధంగా కొత్తగా మార్కెటింగ్ కూడా లింకప్ చేసే కార్యక్రమాన్ని కూడా చేయబోతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు.జిల్లాలో ముద్ర రుణాలు కింద చేనేత కార్మికులకు మంజూరు అయిన రూ. 83 లక్షల 50 వేలకు సంబంధించిన మెగా చెక్కును కలెక్టర్, ఎమ్మెల్యే అందచేశారు. అనంతరం 20 మంది సీనియర్ చేనేత కళాకారులకు కలెక్టర్, ఎమ్మెల్యే సన్మానం చేశారు. ముందుగా అక్కడే ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాలపై ఆర్గానిక్ ప్రింట్ కు సంబంధించిన స్టాల్ ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, ఎల్ డి ఎం రామచంద్ర రావు, నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి, చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగరాజ రావు, మున్సిపల్ కమిషనర్, ఎమ్మిగనూరు చేనేత సొసైటీ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.




# కెఎల్ యులో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం.

**సదస్సులో ప్రసంగిస్తున్న కెఎల్ యు కార్యదర్శి కోనేరు శివ కాంచన లత**

అక్షర విజేత వడ్డేశ్వరం:

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో గురువారం నాడు జాతీయ చేనేత దినోత్సవాన్ని క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ కార్యక్రమానికి క్రాఫ్ట్ కౌన్సిల్ సెక్రటరీ రంజన , కెఎల్ యూనివర్శిటీ కార్యదర్శి డాక్టర్ కోనేరు శివ కాంచనలత, కలంకారి కళాకారుడు నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా హాజరయి ప్రసంగించారు. ఈ సందర్బంగా కోనేరు శివ కాంచనలత మాట్లాడుతూ చేనేత అనేది భారత దేశ జీవనాడి అని తెలిపారు. మంగళగిరిలో తయారయ్యే చేనేత వస్త్రాలలో వందశాతం కాటన్ ఉంటుందని అన్నారు. అక్కడి వస్త్రాలకు అద్దే రంగులు కూడా ప్రకృతి సహజసిద్ధమయినవని అన్నారు. ఎటువంటి మిషన్లు చేయలేని విధంగా వారు సాంప్రదాయ బద్దంగా తయారు చేస్తున్నారని అన్నారు. వారసత్వంగా వస్తున్న చేనేతను అందరూ ఆదరించాలని కోరారు. చేనేత కళాకారులకు నానాటికి ఆదరణ తగ్గుతుందని ఆంధోళన వ్యక్తం చేశారు. విద్యార్దులు చేనేత, హస్త కళల పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమానికి క్రాఫ్ట్ కౌన్సిల్ సెక్రటరీ రంజన మాట్లాడుతూ ప్రముఖ స్వతంత్ర సమరయోధురాలు, కమలోపాధయాయ చటర్జీ హస్త కళలను కాపాడేందుకు సంక్షేమ వ్యవస్థను ప్రారంభించారని అన్నారు. ఆమె అడుగు జాడల్లో నడుస్తూ జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో విద్యార్థుల కోసం వివిధ పోటీలను నిర్వహించారు. క్విజ్ పోటీ, ఆర్ట్ పోటీ, హస్తనేయ వాక్, రీల్ పోటీలు విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ముఖ్యంగా ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హస్తనేయ స్టాల్ విద్యార్థులకు దేశీయ హస్త కళల పట్ల అవగాహన కల్పించేందుకు ఉపయోగపడింది. కలంకారి కళాకారుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ తన ప్రేరణాత్మక ప్రయాణాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ఐటీ ఉద్యోగాన్ని వదిలి తండ్రి, తాతల వారసత్వంగా వచ్చిన కళను కొనసాగించేందుకు తీసుకున్న నిర్ణయం విద్యార్థులను ప్రభావితం చేసింది. ఇంజినీరింగ్, టెక్నాలజీ విద్యార్థులు కూడా ఈ రంగంలో తనిఖీ చేసి, వ్యవసాయ, కళ ఆధారిత స్టార్టప్లు ప్రారంభించవచ్చని ఆయన తెలియజేశారు. విద్యార్థులందరికీ శిక్షణతో పాటు సాంస్కృతిక అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయుక్తమవుతాయని నిర్వాహకులు తెలిపారు. పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అన్ని శాఖల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, సాక్ డైరెక్టర్ పి. సాయివిజయ్, క్రాఫ్ట్ కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు.



# విజయ డెయిరి పార్లర్ ను ప్రారంభించిన కొండ్రెడ్డి. -విజయ ఉత్పత్తులే తినండి... రంగా రెడ్డి.

మనుబోలు. 7.8.2025.

నెల్లూరు జిల్లా అల్లూరు మండలంలోని అల్లూరుపేటలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి గురువారం శ్రీసూర్యచంద్ర మిల్క్ పార్లర్ ను ప్రారంభించారు.. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ విజయ డైరీలో తయారుచేసిన ఉత్పత్తులను తినాలని విజ్ఞప్తి చేశారు. విజయ ఉత్పత్తులు రుచికరంగా ఆరోగ్యకరంగా ఉంటాయని చెప్పారు. ఒకసారి విజయా ఉత్పత్తులు తింటే మరి జీవితంలో విడిచిపెట్టరని అవే కావాలంటారని సూచించారు.ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణమోహన్, డైరెక్టర్ ఎన్ దశరథ రామిరెడ్డి, డెయిరీ సిబ్బంది పఠన్ అబ్దుల్, శ్రీహరి ఈశ్వరయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




### రంగ రాయర రెసిడెన్సి నూతన ప్రారంభోత్సవంలో

# పాల్గొన్న యంగ్ డైనమిక్ లీడర్

**వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి మరియు అడ్వకేట్ లక్ష్మీనారాయణ రెడ్డి**

అక్షర విజేత మంత్రాలయం

మంత్రాలయం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రంగరాయరరెసిడెన్సీ ప్రారంభోత్సవం కార్యక్రమానికి హాజరైన వైఎస్సార్సీపీ నేత లు జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి , పురుషోత్తం రెడ్డి. వీరికి ఉదయ్ రెడ్డి, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి మరియు నాయకుల ఆధ్వర్యంలో శాలువ కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు



# ప్రగడ కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి చేనేత కార్మికులకు సన్మానం చేసిన ఇన్చార్జి దొంతి రెడ్డి

**జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా మంగళగిరి ఆత్మకూర్ బైపాస్ రోడ్ నందుగల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రగడ కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి చేనేత కార్మికులకు సన్మానం చేసిన ఇన్చార్జి దొంతి రెడ్డి వేమారెడ్డి(%ణఎ=%),ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు.**





అక్షర విజేత మంగళగిరి:
చేనేత ఉద్యమకారుడు సమాజంలో బడుగు బలహీన వర్గాలకు సమస్యల పై అహర్నిశలు పోరాడి రాజకీయ రంగంలో ఎందరికో ఆదర్శప్రాయులుగా నిలిచిన ప్రగడ కోటయ్య సేవలు చిరస్మరణీయమని చేనేతల అభ్యున్నతి కోసం తుదికంటా శ్రమించిన ప్రగడ కోటయ్య ఆశయాలను భావితరాలకు అందించాలన్నారు. ప్రతి చేనేత కార్మికుడు కష్టాన్ని గుర్తించి సంవత్సరానికి 24 వేల రూపాయలు అందించాడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి.భారతదేశంలో మొదటి రంగం వ్యవసాయం ఆ తర్వాత చేనేత రంగం.ఈ రెండు రంగాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం ఏం చేస్తుంది.మంగళగిరి చేనేత అంటే దేశమంతా మంచి పేరు ఉంది.మంగళగిరి చేనేత పేరు నిలబెట్టే విధంగా స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలని కోరుకుంటున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆకురాతి రాజేష్ జిల్లా చేనేత విభాగ నాయకులు ఊట్ల పాల శ్రీనివాసరావు లీగల్ సెల్ నాయకులు కోసనం శ్రీనివాసరావు, పట్టణ గౌరవ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, చేనేత విభాగ నియోజకవర్గ అధ్యక్షులు పూజల మనోహర్ జిల్లా కార్యదర్శి కుబేర స్వామి చేనేత విభాగ నాయకులు ఆకురాతి శివ భాస్కరరావు, గుంటి. నవీన్ జిల్లా కార్యదర్శి సుధారాణి మైనార్టీ నాయకులు ఫిరోజ్ బాబు(కౌన్సిలర్) రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి బాబు ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు శుభకర్ , నిర్మల తదితరులు పాల్గొన్నారు.
వేమారెడ్డి(%ణఎ=%),ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ చేనేత ఉద్యమకారుడు సమాజంలో బడుగు బలహీన వర్గాలకు సమస్యల పై అహర్నిశలు పోరాడి రాజకీయ రంగంలో ఎందరికో ఆదర్శప్రాయులుగా నిలిచిన ప్రగడ కోటయ్య సేవలు చిరస్మరణీయమని చేనేతల అభ్యున్నతి కోసం తుదికంటా శ్రమించిన ప్రగడ కోటయ్య ఆశయాలను భావితరాలకు అందించాలన్నారు. ప్రతి చేనేత కార్మికుడు కష్టాన్ని గుర్తించి సంవత్సరానికి 24 వేల రూపాయలు అందించాడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి.భారతదేశంలో మొదటి రంగం వ్యవసాయం ఆ తర్వాత చేనేత రంగం.ఈ రెండు రంగాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం ఏం చేస్తుంది.మంగళగిరి చేనేత అంటే దేశమంతా మంచి పేరు ఉంది.మంగళగిరి చేనేత పేరు నిలబెట్టే విధంగా స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలని కోరుకుంటున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆకురాతి రాజేష్ జిల్లా చేనేత విభాగ నాయకులు ఊట్ల పాల శ్రీనివాసరావు లీగల్ సెల్ నాయకులు కోసనం శ్రీనివాసరావు, పట్టణ గౌరవ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, చేనేత విభాగ నియోజకవర్గ అధ్యక్షులు పూజల మనోహర్ జిల్లా కార్యదర్శి కుబేర స్వామి చేనేత విభాగ నాయకులు ఆకురాతి శివ భాస్కరరావు, గుంటి. నవీన్ జిల్లా కార్యదర్శి సుధారాణి మైనార్టీ నాయకులు ఫిరోజ్ బాబు(కౌన్సిలర్) రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి బాబు ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు శుభకర్ , నిర్మల తదితరులు పాల్గొన్నారు.





# భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించండి

**రంగరాయరరెసిడెన్సీ ప్రారంభోత్సవం లో పాల్గొన్న**

**టీటీడీ పాలకమండల సభ్యులు వై. సీతారామిరెడ్డి. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి**



అక్షర విజేత మంత్రాలయం
మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి , మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. అన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా సత్యనారాయణ రెడ్డి, ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రంగరాయరరెసిడెన్సీ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరికి ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, రాము, వీరారెడ్డి, రాఘవేంద్ర, ఏటీఎం భీమేష్, చెట్నేహాళ్ళి మల్లికార్జున ఆధ్వర్యంలో మేళా తాళాల మధ్య ఘన స్వాగతం పలికారు. ముందుగా దేవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం పెద్దాయన టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి. కి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి.కి శాలువ కప్పి, పూలమాలలు వేసి శ్రీశైలం మల్లికార్జున స్వామి శేష వస్త్రం కప్పి స్వామి వారి మెమొంటో అందజేసి సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జంక్షన్‌లో జవరాలు-ఊరి ప్రజల తిప్పలు

అక్షర విజేత. గోపాలపట్నం::కొత్తపాలెం అండర్ పాస్ వె జంక్షన్ లొ జవరాలు సాయంత్రం అయితె చాలు బావలూ సయ్యా అంటూ పలకరిస్తుంది ఇంకేముంది చిన్న –చితక,ముసలి ముతక సయ్ సయ్ అంటూ లైను కట్టేస్తారు,సాయంత్రం అయితె చాలు కొత్తపాలెం అండర్ పాస్ వె దగ్గర ప్రతీరోజు జాతరె, సాయంత్రం వరకూ కష్టపడి కష్టపడిన కూలి సొమ్ములో సగానికి పైగా ఈ జంక్షన్ లొ జవరాలుకె తగలెడతారు,ఈ జవరాలు డబ్బులు తీసుకుని కైపెక్కించె కళు ,,మత్తెక్కించె వల్లు పాటపాడుతూ తన దగ్గరకు వచ్చెవాల్లను డాన్స్ చేయిస్తుంది, ఇప్పటికే ఇది చదువుతున్న మీకు అర్ధమయ్యే ఉంటుంది, జంక్షన్ లొ జవరాలు అంటె వైన్ షాపండీ బాబూ,సాయంత్రం అయ్యేసరికి ఆదారంట పోయె వాల్లు ఆ వైన్ షాప్ ను టచ్ చేసె వెలతారు,రోజంతా కష్టపడిన సోమ్ము లొ సగానికి పైగా కప్పం కట్టినట్లుగా మందు కి తగలేసి పోతారు,అంతె కాకుండా ఉదయం మద్యం షాపు తెరిచిన దగ్గర నుండి రాత్రి మూసె వరకూ ఆ ప్రాంతంలొ ఎదొ ఒక రబస జరుగుతూనె ఉంటుంది,మందుబాబులు పుల్లుగా తాగి నానా యాగి చేస్తుంటారు,ఇటువంటి వాటిని అరికట్టేందుకు పోలిసులు ప్రత్యేకంగా పహరా కాయాల్సి వస్తుంది,ఈ జంక్షన్ లొ ఎపుడు ఎవడు పూటుగా తాగి ఎలాంటి లొల్లి చేస్తాడోనని పోలీసులు టెంక్షన్ తొ పహరా కాస్తుంటారు,ఈ మద్యం షాపు వల్ల ఈ ప్రాంత ప్రజలు అన్నివిధాలా పలు ఇబ్బందులకు గురవుతున్నారు,ఒకవైపు ట్రాఫిక్ జామ్ మద్యం షాపు కు ఎదురుగా చిరు తింఢ్ల దుకాణాలు, రోడ్డు మద్యలోనె మందుబాబుల వీరంగం,ఈ రోడ్డు మీదగా పోవాలంటె మహిళలకూ,వాహనచోదకులకూ భయం, కాలేజీ పిల్లలు,మహిళా ఉద్యోగినులు ఈ మద్యం షాపు ముందునుంచి వెళ్లాలంటే భయపడుతున్నారు,ప్రజల మేలుకోరె నాయకులె ఈ మద్యం షాపు కు వాటాదారులు అంటె ఆశ్చర్యం కలుగక మానదు, ఎపుడూ స్థానిక ప్రజాప్రతినిధి వెన్నంటితిరిగె అనుచరులె ఇటువంటి దుకాణాలు నడపుతుంటె ఈ ప్రాంత ప్రజాప్రతినిది ఎందుకు వీల్లను మందలించలేదో అర్ధంకాని ప్రశ్నగానె మిగులుపోతుంది,ఇప్పటికైనా ఈ మద్యం షాపు ను ఇక్కడినుండి దూరంగా ఈ వార్డు ప్రజలకు ఇబ్బంది లేకుండా తరలించకపోతె వచ్చె కార్పోరేటర్ ఎలక్షన్స్




లో తగిన బుద్ధి చెబుతామని వార్డు ప్రజలు హెచ్చరిస్తున్నారు, ఎమ్మెల్యే గారు ఈ మద్యం షాపు ను ఇక్కడినుండి తరలించె ప్రయత్నం చేయాలని పలువురు కోరుతున్నారు.

# సోదరి సోదరులు మధ్య అనుభందన్నాకి గుర్తు "రక్షాబంధన్"

అక్షర విజేత రావులపాలెం



డా. బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం
రావులపాడు హై స్కూల్ లో ముందస్తు రాఖీ పండుగ ఘనంగా జరిగింది, ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరిగే ఏకైక పండుగ రక్షాబంధన్ అన్నారు, జీవితంలో సోదరికి అండగా ఉండే ఏకైక వ్యక్తి సోదరుడు,పురణకాలం నుండి భారతదేశం లో ఈ ఆచారం ఉంది అన్నారు ఈ రోజు ఉదయం నుండి విద్యార్థులు కొత్త బట్టలు,స్వీట్స్,రాఖీ లతో ఎంతో సందడిగా ఉన్నారు. కార్యక్రమం ప్రారంభమైన వెంటనే ఉత్సాహంగా సోదర సమననులైన విద్యార్థుల కు రాఖీలు కట్టించుకుని స్వీట్స్ పెట్టి సోదరుల అశ్వరాదం తీసుకున్నారు, సోదరులు కూడా వారికి తోచిన బహుమతులు ఇచ్చి సంతోష పరిచారు.ఈ సందర్భంగా శేఖర్ మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థులు మధ్య సోదరా భావం ఉంటేనే అవాంఛనీయ సంఘటనలు పాఠశాలలో జరగవు అన్నారు,ఇటువంటి కార్యక్రమలు విద్యాలయంలో జరిపించాలి అన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు పివి గిరి,శ్యామల కుమారి, వీరవేణి, మేరీ జోన్స్,సత్యవతి, ఆంజనేయులు, వెంకటలక్ష్మి, పద్మజ , విద్యార్థులు పాల్గున్నారు

# పేట పీహెచ్సీలో పిల్లలకు పాలిచ్చే బాలింతలకు ప్రత్యేక వసతి ఏర్పాటు

**పిహెచ్ సి వైద్య అధికారి డాక్టర్ డి.సుభాష్**






అక్షర విజేత నక్కపల్లి,
పాయకరావుపేట :
స్థానిక పీహెచ్సీలో పిల్లలకు పాలిచ్చే (బ్రెస్ట్ ఫీడింగ్) బాలింతలకు ప్రత్యేక వసతి (గది )సదుపాయం కల్పించినట్లు పిహెచ్ సి వైద్య అధికారి డాక్టర్ డి.సుభాష్ తెలిపారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లులు, బాలింతలతో గురువారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సుభాష్ మాట్లాడుతూ
వివిధ ఆరోగ్య వైద్య అవసరాల కోసం ఆసుపత్రికి విచ్చేసే బాలింతలు తమ పిల్లలకు పాలిచ్చేందుకు ఎటువంటి ఇబ్బంది తలెత్తుకుండా ఉండేందుకు వీలుగా ప్రత్యేక గది సదుపాయం కల్పించినట్లు తెలిపారు.దీనివలన పాలిచ్చే తల్లులు, బాలింతలు సౌకర్యవంతమైన వాతావరణంలో పిల్లలకు పాలిచ్చే వీలు కలుగుతుందన్నారు.
ఆరోగ్య సమస్యలపై
ఆసుపత్రికి వచ్చినప్పుడు బాలింతలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి. సుభాష్ విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యులు వైద్యులు డాక్టర్ సౌందర్య,బహుళ ప్రయోజన ఆరోగ్య విస్తరణ అధికారి (ఎంపీహెచ్ఈఓ) డి.నెహ్రూ,ఆరోగ్య పర్యవేక్షకులు (హెచ్ఎన్ )ఎం. నాగేశ్వరరావు,అంగన్వాడి పర్యవేక్షకులు కే.లలిత, ప్రైమరీ హెల్త్ నర్స్,ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ అవగాహన సందస్సు -సీ ఐ ఎం శేఖర్ బాబు

అక్షర విజేత రావులపాలెం



డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారము జిల్లా ఎస్పీ పి కృష్ణారావు ఆదేశాల మేరకు కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ ఇతర అధికారాలు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు
ఈ సందర్భంగా సిఐ ఎం శేఖర్ బాబు మాట్లాడుతూ ఇటీవల కాలంలో
సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాల పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయన్నారు వాట్సాప్ ఫేస్బుక్ ఇతర సోషల్ మీడియా వేదికల ద్వారా అనాధికారిక లింకులు పంపించి మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు అనుమాన స్పందన లింకులు క్లిక్ చేయడం వల్ల వ్యక్తిగత సమాచారం బ్యాంకు ఖాతా వివరాలు హ్యాకర్లకు వెళ్లే అవకాశం ఉందని హెచ్చరించారు సైబర్ మోసగాళ్లకు మోసాలకు గురైతే వెంటనే 1930 డయల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని అన్నారు ఈ అవగాహన కార్యక్రమంలో మహిళ సంరక్షణ ఇక శక్తి యాప్ ఉపయోగాలు తెలిపారు



ఈ కార్యక్రమంలో రావులపాలెం సీఐ ఎం శేఖర్ బాబు ఎస్ ఐ జి చంటి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వి సూర్యనారాయణ రెడ్డి అధ్యాపకులు ఆఫీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మంగళగిరిలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా

## చేనేత సోదరుల ఆదాయం రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం

## చేనేతలకు ఇచ్చిన ప్రతిహామీ ఈ రోజు మేం నిలబెట్టుకున్నాం-మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది

## ఒక్క మంగళగిరి నియోజకవర్గంలోనే 200 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం-మంగళగిరి నియోజకవర్గ పద్మశాలీ నాయకులకు రాష్ట్రస్థాయి గుర్తింపు ఇచ్చాం

## ప్రగడ కోటయ్య గారి జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరుతున్నా

## మంగళగిరిలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు గారితో కలిసి పాల్గొన్న మంత్రి లోకేష్

అక్షర విజేత మంగళగిరిః

మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ఆటోనగర్ లోని వీవర్ శాల వద్ద నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో గౌరవ సీఎం చంద్రబాబు గారితో కలిసి మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా వీవర్ శాలలో ఏర్పాటుచేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, వీవర్ శాలలో మగ్గాలు, చేనేత వస్త్రాలను మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో 'జై చేనేత' అంటూ మంత్రి నారా లోకేష్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. అందరూ చేనేతలను కార్మికులని అంటారు. కానీ చేనేత కార్మికులు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూశాను. దారానికి రంగు దగ్గర నుంచి మగ్గాలపై చీర నేసే వరకు అహర్నిశలు శ్రమిస్తారు. అద్భుతమైన డిజైన్స్ రూపొందిస్తారు. అందుకే నేతన్నలందరినీ నేను చేనేత కళాకారులని ఈ సందర్భంగా పిలుస్తున్నాను. 2019లో 21 రోజుల ముందు టీడీపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చా. 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. కానీ మంగళగిరి పట్టణం నాకు ఆనాడు 7వేల మెజార్టీ ఇచ్చింది. ఆనాడే నిర్ణయించాను.. చేనేత సోదరులు నా సొంత కుటుంబ సభ్యులని. ఓడిపోయిన మొదటి రోజు బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ఐదేళ్లు ఇక్కడే పనిచేసి ప్రజలకు దగ్గర కావాలని నిర్ణయించుకున్నా.

చేనేత సోదరుల ఆదాయం రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం

ప్రతిపక్షంలో ఉంటూ మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. మంగళగిరిలో పద్మశాలీ సోదరులకు రెండు కులవృత్తులు ఉంటాయి. ఒకటి చేనేత, రెండోది స్వర్ణకార వృత్తి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేనేత సోదరులను ప్రోత్సహించేందుకు 873 రాట్నాలు ఆనాడు ఉచితంగా అందించాం. కరోనా సమయంలో చేనేతలకు కావాల్సిన మందులు, ఆక్సిజన్ సిలిండర్లు అందించాం. చేనేతల ఇబ్బందులు స్వయంగా చూసి వీవర్ శాల ఏర్పాటుచేయడం జరిగింది. ఈ రోజు డిజైన్ ల దగ్గర నుంచి ఆధునిక మగ్గాలు, టాటా తనేరా సంస్థతో ఒప్పందం, మార్కెట్ లింకేజీ చేసి చేనేత సోదరులకు ఆదాయం 30 శాతం పెంచాం. కానీ నేను ఆనందంగా లేను. వారి ఆదాయం రెట్టింపు చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాం. స్వర్ణకారుల కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లక్ష్మీ నరసింహ స్వర్ణకారుల సంక్షేమం సంఘం ఏర్పాటుచేశాం. వారికి ఆరోగ్య బీమా, మెరుగైన పనిముట్లు, ఆర్థికసాయం అందజేయడం జరిగింది.

**మంగళగిరిని మా గుండెల్లో పెట్టుకున్నాం**

యువగళం పాదయాత్రలో ప్రొద్దుటూరు, ధర్మవరం, మంగళగిరి, ఉప్పాడలో నేను చేనేతలను నేరుగా కలుసుకున్నా. వారు పడుతున్న ఇబ్బందులు చూశా. చేనేత సోదరులను దత్తత తీసుకుంటున్నానని ఆనాడు చెప్పా. కొంతమంది ఎగతాళి చేశారు. కానీ నా ఆలోచన ఒక్కటే. చేనేత రంగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించాలి, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో నేను దత్తత తీసుకుంటానని ఆనాడు చెప్పా. ప్రభుత్వ పథకాలతో పాటు డిజైన్లు, మోడరన్ కలర్స్, స్కిల్లింగ్, మార్కెట్ లింకేజీ, ప్రమోషన్.. ఇవన్నీ చాలా అవసరం. అందుకే నేను మంగళగిరి చేనేత కళాకారుల వస్త్రాలను పెద్దఎత్తున ప్రమోట్ చేస్తున్నాం. కుటుంబపరంగా మేం పెళ్లికి వెళితే అక్కడ మేం ఇచ్చే చీర కూడా మంగళగిరి చేనేత చీరనే. నేను ప్రధాని, ఇతర రాష్ట్ర, జాతీయ నేతలను కలిసినప్పుడు ఇచ్చేది మంగళగిరి చేనేత శాలువానే. బ్రాహ్మణి మంగళగిరి చేనేత చీర కట్టిన తర్వాత చాలా వైరల్ అయింది. ఒకే ఒక్క షాపులో, అదే రంగు చీర 98 మంది కొనుగోలు చేశారు. మంగళగిరిని మా గుండెల్లో పెట్టుకున్నాం.

గౌరవ సీఎం సహకారంతో చేనేతలకు ఇచ్చిన ప్రతిహామీ ఈ రోజు మేం నిలబెట్టుకున్నాం

నేను యువగళంలో చేనేత సోదరులకు కొన్ని హామీలు ఇచ్చా. ఇంట్లో మగ్గాలు ఉంటే 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇస్తామని చెప్పా. మరమగ్గాలు ఉంటే 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చా. కేంద్రం ఒప్పుకోకపోతే చేనేత వస్త్రాలపై జీఎస్టీ రిబేట్ ఇస్తామని చెప్పా. త్రిఫ్ట్ ఫండ్ తిరిగి ఏర్పాటుచేస్తామని చెప్పా. చేనేత భరోసా కింద ప్రతి చేనేతకు ఏడాదికి రూ.25వేలు ఆర్థిక సాయం అందిస్తామని ఆనాడు హామీ ఇవ్వడం జరిగింది. స్వర్ణకారులకు ఎప్పుడూ లేనివిధంగా కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామని చెప్పడం జరిగింది. గౌరవ సీఎం సహకారంతో ఇచ్చిన ప్రతిహామీ ఈ రోజు మేం నిలబెట్టుకున్నామని చేనేత సోదరులకు తెలియజేస్తున్నా.

మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది

2019 ఎన్నికల్లో 5300 ఓట్ల తేడాతో ఓడిపోయానని, 2024 ఎన్నికల్లో 53వేల ఓట్లతో గెలిపించాలని ఆనాడు నేను కోరా. 91,413 ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపించారు. నాకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని చెప్పా. అవసరమైతే చంద్రబాబు గారు, పవనన్నతో పోరాడి నియోజకవర్గానికి కావాల్సిన నిధులు తీసుకువస్తానని ఆనాడు హామీ ఇచ్చా. అందుకే ఇప్పుడు మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. రాష్ట్రం మొత్తం డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుండగా మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. కేంద్రంలో ప్రధాని మోడీ గారు, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు గారు, మంగళగిరి గల్లీల్లో మీ లోకేష్. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటి పట్టాలు అందజేశాం. మంగళగిరి దయ వల్ల రాష్ట్రం మొత్తానికి ఒక జీవో వచ్చింది. మొదటి విడతలో వెయ్యి కోట్ల విలువైన భూమిని 3వేల కుటుంబాలకు గౌరవంగా బట్టలు, పసుపు, కుంకుమ పెట్టి పట్టాలు అందించాం. లబ్ధిదారుల నుంచి ఒక్క గ్లాస్ నీరు కూడా తాగలేదు.

ఒక్క మంగళగిరి నియోజకవర్గంలోనే 200 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం

చంద్రబాబు గారి సహకారంతో 31 కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నాం. పీఎం సూర్యఘర్ కింద ఇప్పటికే వెయ్యి కనెక్షన్లు ఏర్పాటుచేశాం. 20 వేల లక్ష్యాన్ని త్వరలోనే చేరుకుని చంద్రబాబు గారికి కానుకగా అందిస్తాం. మోడల్ లైబ్రరీ పనులు జరుగుతున్నాయి. మంగళగిరి–తెనాలి రోడ్డు నిర్మించాం. నాలుగు లేన్ల రోడ్ పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తాం. మంగళగిరి పట్టణంలో మహాప్రస్థానం పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 100 స్మశానాలు అభివృద్ధి చేస్తున్నాం. విద్యాశాఖ మంత్రిగా నిడమర్రు ప్రభుత్వ పాఠశాలను లీప్ స్కూల్ గా అభివృద్ధి చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా తయారుచేస్తున్నాం. 46 పార్కులు, స్మార్ట్ బస్ షెల్టర్స్, తాడేపల్లి వంతెన, వంద పడకల ఆసుపత్రి, తాడేపల్లి ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్, మోడల్ ఫిష్ మార్కెట్, మోడల్ రైతు బజార్, భూగర్భ డ్రైనేజ్, వాటర్, పవర్, గ్యాస్ ప్రాజెక్ట్, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, నిడమర్రు రైల్వేగేట్ దగ్గర బ్రిడ్జ్, ఎయిమ్స్, మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి చేస్తున్నాం. దేవాలయం వద్ద ఉచితంగా రెండు ఈవీ బస్సులను నడిపిస్తున్నాం. ఇలా 200 అభివృద్ధి కార్యక్రమాలు ఒక్క మంగళగిరి నియోజకవర్గంలో మీ ఆశీస్సులతో చేపట్టడం జరిగింది. ఇవన్నీ మేం చేయగలుగుతున్నాం అంటే మంగళగిరి ప్రజలు నాపైన, మా కుటుంబంపైన చూపించిన ప్రేమ.

**మంగళగిరి నియోజకవర్గ పద్మశాలీ నాయకులకు రాష్ట్రస్థాయి గుర్తింపు ఇచ్చాం**

మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న మా పద్మశాలీ నాయకులకు మీరు రాష్ట్రస్థాయి గుర్తింపు అందించారు. నందం అబద్దయ్య గారిని పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ గా, తమ్మిశెట్టి జానకమ్మ గారిని టీటీడీ బోర్డు మెంబర్ గా, చిల్లపల్లి శ్రీనివాసరావు గారిని ఏపీఎస్ఎమ్ఐడీసీ ఛైర్మన్ గా నియమించాం. కందుల నాగార్జునను పద్మశాలీ కార్పోరేషన్ డైరెక్టర్ గా నియమించాం. ఇది ఎన్డీయే ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధని పద్మశాలీలకు తెలియజేస్తున్నా.

ప్రగడ కోటయ్య గారి జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరుతున్నా

మంగళగిరిలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా

చేనేత సోదరుల ఆదాయం రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం

చేనేతలకు ఇచ్చిన ప్రతిహామీ ఈ రోజు మేం నిలబెట్టుకున్నాం

మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది

ఒక్క మంగళగిరి నియోజకవర్గంలోనే 200 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం

మంగళగిరి నియోజకవర్గ పద్మశాలీ నాయకులకు రాష్ట్రస్థాయి గుర్తింపు ఇచ్చాం

ప్రగడ కోటయ్య గారి జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరుతున్నా

మంగళగిరిలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు గారితో కలిసి పాల్గొన్న మంత్రి లోకేష్

మంగళగిరిః మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ఆటోనగర్ లోని వీవర్ శాల వద్ద నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో గౌరవ సీఎం చంద్రబాబు గారితో కలిసి మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా వీవర్ శాలలో ఏర్పాటుచేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, వీవర్ శాలలో మగ్గాలు, చేనేత వస్త్రాలను మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో 'జై చేనేత' అంటూ మంత్రి నారా లోకేష్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. అందరూ చేనేతలను కార్మికులని అంటారు. కానీ చేనేత కార్మికులు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూశాను. దారానికి రంగు దగ్గర నుంచి మగ్గాలపై చీర నేసే వరకు అహర్నిశలు శ్రమిస్తారు. అద్భుతమైన డిజైన్స్ రూపొందిస్తారు. అందుకే నేతన్నలందరినీ నేను చేనేత కళాకారులని ఈ సందర్భంగా పిలుస్తున్నాను. 2019లో 21 రోజుల ముందు టీడీపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చా. 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. కానీ మంగళగిరి పట్టణం నాకు ఆనాడు 7వేల మెజార్టీ ఇచ్చింది. ఆనాడే నిర్ణయించాను.. చేనేత సోదరులు నా సొంత కుటుంబ సభ్యులని. ఓడిపోయిన మొదటి రోజు బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ఐదేళ్లు ఇక్కడే పనిచేసి ప్రజలకు దగ్గర కావాలని నిర్ణయించుకున్నా.

చేనేత సోదరుల ఆదాయం రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం

ప్రతిపక్షంలో ఉంటూ మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. మంగళగిరిలో పద్మశాలీ సోదరులకు రెండు కులవృత్తులు ఉంటాయి. ఒకటి చేనేత, రెండోది స్వర్ణకార వృత్తి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేనేత సోదరులను ప్రోత్సహించేందుకు 873 రాట్నాలు ఆనాడు ఉచితంగా అందించాం. కరోనా సమయంలో చేనేతలకు కావాల్సిన మందులు, ఆక్సిజన్ సిలిండర్లు అందించాం. చేనేతల ఇబ్బందులు స్వయంగా చూసి వీవర్ శాల ఏర్పాటుచేయడం జరిగింది. ఈ రోజు డిజైన్ ల దగ్గర నుంచి ఆధునిక మగ్గాలు, టాటా తనేరా సంస్థతో ఒప్పందం, మార్కెట్ లింకేజీ చేసి చేనేత సోదరులకు ఆదాయం 30 శాతం పెంచాం. కానీ నేను ఆనందంగా లేను. వారి ఆదాయం రెట్టింపు చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాం. స్వర్ణకారుల కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లక్ష్మీ నరసింహ స్వర్ణకారుల సంక్షేమం సంఘం ఏర్పాటుచేశాం. వారికి ఆరోగ్య బీమా, మెరుగైన పనిముట్లు, ఆర్థికసాయం అందజేయడం జరిగింది.

మంగళగిరిని మా గుండెల్లో పెట్టుకున్నాం

యువగళం పాదయాత్రలో ప్రొద్దుటూరు, ధర్మవరం, మంగళగిరి, ఉప్పాడలో నేను చేనేతలను నేరుగా కలుసుకున్నా. వారు పడుతున్న ఇబ్బందులు చూశా. చేనేత సోదరులను దత్తత తీసుకుంటున్నానని ఆనాడు చెప్పా. కొంతమంది ఎగతాళి చేశారు. కానీ నా ఆలోచన ఒక్కటే. చేనేత రంగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించాలి, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో




నేను దత్తత తీసుకుంటానని ఆనాడు చెప్పా. ప్రభుత్వ పథకాలతో పాటు డిజైన్లు, మోడరన్ కలర్స్, స్కిల్లింగ్, మార్కెట్ లింకేజీ, ప్రమోషన్.. ఇవన్నీ చాలా అవసరం. అందుకే నేను మంగళగిరి చేనేత కళాకారుల వస్త్రాలను పెద్దఎత్తున ప్రమోట్ చేస్తున్నాం. కుటుంబపరంగా మేం పెళ్లికి వెళితే అక్కడ మేం ఇచ్చే చీర కూడా మంగళగిరి చేనేత చీరనే. నేను ప్రధాని, ఇతర రాష్ట్ర, జాతీయ నేతలను కలిసినప్పుడు ఇచ్చేది మంగళగిరి చేనేత శాలువానే. బ్రాహ్మణి మంగళగిరి చేనేత చీర కట్టిన తర్వాత చాలా వైరల్ అయింది. ఒకే ఒక్క షాపులో, అదే రంగు చీర 98 మంది కొనుగోలు చేశారు. మంగళగిరిని మా గుండెల్లో పెట్టుకున్నాం.

గౌరవ సీఎం సహకారంతో చేనేతలకు ఇచ్చిన ప్రతిహామీ ఈ రోజు మేం నిలబెట్టుకున్నాం

నేను యువగళంలో చేనేత సోదరులకు కొన్ని హామీలు ఇచ్చా. ఇంట్లో మగ్గాలు ఉంటే 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇస్తామని చెప్పా. మరమగ్గాలు ఉంటే 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చా. కేంద్రం ఒప్పుకోకపోతే చేనేత వస్త్రాలపై జీఎస్టీ రిబేట్ ఇస్తామని చెప్పా. త్రిఫ్ట్ ఫండ్ తిరిగి ఏర్పాటుచేస్తామని చెప్పా. చేనేత భరోసా కింద ప్రతి చేనేతకు ఏడాదికి రూ.25వేలు ఆర్థిక సాయం అందిస్తామని ఆనాడు హామీ ఇవ్వడం జరిగింది. స్వర్ణకారులకు ఎప్పుడూ లేనివిధంగా కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామని చెప్పడం జరిగింది. గౌరవ సీఎం సహకారంతో ఇచ్చిన ప్రతిహామీ ఈ రోజు మేం నిలబెట్టుకున్నామని చేనేత సోదరులకు తెలియజేస్తున్నా.

మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది

2019 ఎన్నికల్లో 5300 ఓట్ల తేడాతో ఓడిపోయానని, 2024 ఎన్నికల్లో 53వేల ఓట్లతో గెలిపించాలని ఆనాడు నేను కోరా. 91,413 ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపించారు. నాకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని చెప్పా. అవసరమైతే చంద్రబాబు గారు, పవనన్నతో పోరాడి నియోజకవర్గానికి కావాల్సిన నిధులు తీసుకువస్తానని ఆనాడు హామీ ఇచ్చా. అందుకే ఇప్పుడు మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. రాష్ట్రం మొత్తం డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుండగా మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. కేంద్రంలో ప్రధాని మోడీ గారు, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు గారు, మంగళగిరి గల్లీల్లో మీ లోకేష్. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటి పట్టాలు అందజేశాం. మంగళగిరి దయ వల్ల రాష్ట్రం మొత్తానికి ఒక జీవో వచ్చింది. మొదటి విడతలో వెయ్యి కోట్ల విలువైన భూమిని 3వేల కుటుంబాలకు గౌరవంగా బట్టలు, పసుపు, కుంకుమ పెట్టి పట్టాలు అందించాం. లబ్ధిదారుల నుంచి ఒక్క గ్లాస్ నీరు కూడా తాగలేదు.

ఒక్క మంగళగిరి నియోజకవర్గంలోనే 200 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం

చంద్రబాబు గారి సహకారంతో 31 కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నాం. పీఎం సూర్యఘర్ కింద ఇప్పటికే వెయ్యి కనెక్షన్లు ఏర్పాటుచేశాం. 20 వేల లక్ష్యాన్ని త్వరలోనే చేరుకుని చంద్రబాబు గారికి కానుకగా అందిస్తాం. మోడల్ లైబ్రరీ పనులు జరుగుతున్నాయి. మంగళగిరి–తెనాలి రోడ్డు నిర్మించాం. నాలుగు లేన్ల రోడ్ పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తాం. మంగళగిరి పట్టణంలో మహాప్రస్థానం పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 100 స్మశానాలు అభివృద్ధి చేస్తున్నాం. విద్యాశాఖ మంత్రిగా నిడమర్రు ప్రభుత్వ పాఠశాలను లీప్ స్కూల్ గా అభివృద్ధి చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా తయారుచేస్తున్నాం. 46 పార్కులు, స్మార్ట్ బస్ షెల్టర్స్, తాడేపల్లి వంతెన, వంద పడకల ఆసుపత్రి, తాడేపల్లి ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్, మోడల్ ఫిష్ మార్కెట్, మోడల్ రైతు బజార్, భూగర్భ డ్రైనేజ్, వాటర్, పవర్, గ్యాస్ ప్రాజెక్ట్, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, నిడమర్రు రైల్వేగేట్ దగ్గర బ్రిడ్జ్, ఎయిమ్స్, మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి చేస్తున్నాం. దేవాలయం వద్ద ఉచితంగా రెండు ఈవీ బస్సులను నడిపిస్తున్నాం. ఇలా 200 అభివృద్ధి కార్యక్రమాలు ఒక్క మంగళగిరి నియోజకవర్గంలో మీ ఆశీస్సులతో చేపట్టడం జరిగింది. ఇవన్నీ మేం చేయగలుగుతున్నాం అంటే మంగళగిరి ప్రజలు నాపైన, మా కుటుంబంపైన చూపించిన ప్రేమ.

మంగళగిరి నియోజకవర్గ పద్మశాలీ నాయకులకు రాష్ట్రస్థాయి గుర్తింపు ఇచ్చాం

మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న మా పద్మశాలీ నాయకులకు మీరు రాష్ట్రస్థాయి గుర్తింపు అందించారు. నందం అబద్దయ్య గారిని పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ గా, తమ్మిశెట్టి జానకమ్మ గారిని టీటీడీ బోర్డు మెంబర్ గా, చిల్లపల్లి శ్రీనివాసరావు గారిని ఏపీఎస్ఎమ్ఐడీసీ ఛైర్మన్ గా నియమించాం. కందుల నాగార్జునను పద్మశాలీ కార్పోరేషన్ డైరెక్టర్ గా నియమించాం. ఇది ఎన్డీయే ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధని పద్మశాలీలకు తెలియజేస్తున్నా.

ప్రగడ కోటయ్య గారి జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరుతున్నా

చేనేత సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడింది ప్రగడ కోటయ్య గారు. పద్మశాలీల గుండెల్లో ప్రగడ కోటయ్య గారు దేవుడిలాంటి వ్యక్తి. మా చేనేత కుటుంబం తరపున ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని గౌరవ సీఎం గారిని కోరుతున్నా. అంతేకాకుండా టిడ్కో హౌసింగ్ లో 6 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న పార్క్ కు ప్రగడ కోటయ్య గారి పేరు పెట్టాలని నిర్ణయించాం. ఆ పార్క్ లో ప్రగడ కోటయ్య గారి విగ్రహాన్ని కూడా ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. అనంతరం మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శ్రీకాకుళం నుంచి మొదలుకుని పొందూరు ఖద్దరు, ఉప్పాడ, మంగళగిరి, వెంకటగిరి వంటి ప్రాంతాల నుంచి పట్టు, నూలు దారాలతో తయారుచేసిన ఏపీ చిత్రపటాన్ని సీఎం చంద్రబాబు గారికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత, హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండ్ క్రాఫ్ట్స్ గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, టీడీపీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లిలిలి

చేనేత సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడింది ప్రగడ కోటయ్య గారు. పద్మశాలీల గుండెల్లో ప్రగడ కోటయ్య గారు దేవుడిలాంటి వ్యక్తి. మా చేనేత కుటుంబం తరపున ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని గౌరవ సీఎం గారిని కోరుతున్నా. అంతేకాకుండా టిడ్కో హౌసింగ్ లో 6 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న పార్క్ కు ప్రగడ కోటయ్య గారి పేరు పెట్టాలని నిర్ణయించాం. ఆ పార్క్ లో ప్రగడ కోటయ్య గారి విగ్రహాన్ని కూడా ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. అనంతరం మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శ్రీకాకుళం నుంచి మొదలుకుని పొందూరు ఖద్దరు, ఉప్పాడ, మంగళగిరి, వెంకటగిరి వంటి ప్రాంతాల నుంచి పట్టు, నూలు దారాలతో తయారుచేసిన ఏపీ చిత్రపటాన్ని సీఎం చంద్రబాబు గారికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత, హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండ్ క్రాఫ్ట్స్ గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, టీడీపీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




చేనేత సోదరుల ఆదాయం రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం

# చిత్తూరు ఎయిమ్‌సర్‌లో 'ఫిజియోక్వెస్ట్ 2025'

# వైద్య విద్యలో ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ కీలకం:

### - వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్

చిత్తూరు, ఆగస్టు 7: చిత్తూరు: అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసర్చ్ (%గా×మీ=%)లో గురువారం నిర్వహించిన ఫిజియోక్వెస్ట్ 2025 పోటీ విద్యార్థుల్లో కళ, విజ్ఞానం, ప్రతిభకు వేదికగా నిలిచింది. ఫిజియాలజీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ పోటీలో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులు చార్ట్‌లు, మోడళ్లు, భావవ్యక్తీకరణ రూపంలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ ప్రారంభించారు. తక్కువ కాలంలో ఎక్కువ విషయాలు అర్థం చేసుకోవాల్సిన మెడికల్ విద్యార్థులకు ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ ఎంతో ఉపయోగకరమని, ఇది వారి అవగాహనను పెంచడమే కాకుండా, సామర్థ్యాన్ని, సృజనశీలతను మరింత వికసింపజేస్తుంది అని వినోద్ భట్ పేర్కొన్నారు. ప్రముఖ నిపుణుల సమక్షంలో జరిగిన ఈ పోటీలో ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎఐఎంఎస్ఆర్ డీన్ డా. ఆల్ఫ్రెడ్ జె ఆగస్టిన్, సిఓఓ నరేశ్ కుమార్ రెడ్డి, అనాటమీ విభాగం హెడ్ డా. సుభద్రా దేవి, ఫార్మకాలజీ విభాగం ప్రొఫెసర్ డా. శివ చంద్ర రాజు, బెంగళూరు ఎవిజె మెడికల్ కాలేజీ ఫిజియాలజీ ప్రొఫెసర్ డా. భాను.ఆర్, తిరుపతి శ్రీ



పద్మావతి మహిళా మెడికల్ కాలేజ్ ఫిజియాలజీ విభాగం హెడ్ డా. శరణ్ సింగ్, ఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్ డా. ఉషా అడిగ, అసోసియేట్ డీన్ డా. రమ్యా రామకృష్ణన్, ఫిజికాలజీ విభాగం హెడ్ రమ్య.ఆర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్.పి.చైర్పర్సన్ మొగసాల రెడెమ్మ కృష్ణమూర్తి కుమారుడి నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.

బైరెడ్డిపల్లి ఆగస్టు7





ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్.పి.ఛైర్పర్సన్ మొగశాల రెడెమ్మ కృష్ణమూర్తి కుమారుడు వివాహ నిశ్చితార్థం కార్యక్రమం గురువారం కాణిపాకం నారాయణాద్రి కళ్యాణ మండపంలో జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి పెద్దిరెడ్డి పాల్గొని కాబోవు నూతన దంపతులు మొగశాల రెడ్డి విన్సు- జోష్ణ నలకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎం.పి.పి.ల సంఘం అధ్యక్షుడు మొగసాల రెడెప్ప,పలమనేరు మాజీ, శాసనసభ సభ్యులు,డా. ఎన్.వెంకటేగౌడ మరియు మాజీ పార్లమెంటు సభ్యులు రెడ్డప్ప , జడ్.పి.చైర్మన్, శ్రీనివాసులు , పూతలపట్టు మాజీ శాసన సభ్యులు డా.సునీల్ కుమార్ , చిత్తూరు సమన్వయ కర్త విజయా నంద రెడ్డి ,చిత్తూరు జిల్లా వ్యాప్తంగా,మాజీ ఎమ్మెల్యేలు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, అనుబంధ విభాగాలు,సీనియర్ నాయకులు, పలువురు, ఈ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు,

# టిడిపి తీర్థం పుచ్చుకున్న సత్యవేడు జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి,పలువురు సర్పంచులు.

### -జిల్లా ఇంచార్జ్ మంత్రి చేతుల మీదుగా పసుపు కండువ కప్పుకున్న జడ్పిటిసి దంపతులు??

సత్యవేడులో రాజకీయ పరిణామాలు మలుపు తిరుగుతోంది.నియోజవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్గా కూరపాటి శంకర్ రెడ్డి పగ్గాలు చేపట్టడంతో రాజకీయ సమీకరణాలు వేగవంతంగా మారి టిడిపి మరింత బలపడే సూచనలు కనిపిస్తున్నాయి.ఇందులో భాగంగా గురువారం తిరుపతిలో గ్రాండ్ రిడ్జ్ హొటల్లో టిడిపి జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్ అధ్యక్షతన టిడిపి నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదుగా సత్యవేడు జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి దంపతులతో పాటు పలువురు సర్పంచులు,సోషల్ మీడియా కన్వీనర్లు,మాజీ సర్పంచులు పలువురు వైయస్ఆర్సీపీ పార్టీకి గుడ్ బై చెప్పి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.ఈ నేపథ్యంలో తొలత జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి దంపతులను సాదరంగా టిడిపి పార్టీలోకి ఆహ్వానించి పసుపు కండువాను కప్పారు. అనంతరంఆరూరు సర్పంచ్ అలిమేలు కమల్ పెద్దఈటిపాకం సర్పంచ్ రూబెన్,చిన్నఈటిపాకం సర్పంచ్ గోవిందస్వామి,అలిమేలుమంగాపురం సర్పంచ్ శిరీష శ్రీనివాసులు రెడ్డి,వైసిపి నాయకుడు ఢిల్లీబాబు యాదవ్,దాసుకుప్పం సర్పంచ్ రవిరెడ్డి, మల్లవారిపాలెం ఈస్ట్ సర్పంచ్ పార్వతి సన్యాసయ్య, కాలమనాయుడుపేట మాజీ సర్పంచ్,వైసీపీ నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు గోవిందస్వామి,దాసుకుప్పం అడ్వకేట్ నాగరాజు, పేరడం కిష్టయ్య,వైసిపి సత్యవేడు నియోజవర్గ సోషల్ మీడియా కన్వీనర్ శ్యాంప్రసాద్ రెడ్డి,వైసిపి సత్యవేడు మండల సోషల్ మీడియా కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, పెరడం కిష్టయ్య సురుటపల్లి మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు మునివేలు,సత్యవేడు పట్టణం మూడవ సచివాలయ వైసీపీ కన్వీనర్ మునికుమార్ తదితర ముఖ్య నాయకులు వారి వారి అనుచరులకు పసుపు కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు.







కాగా వైసీపీ జడ్పిటిసిగా కొనసాగిన విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి ఆ పార్టీకి గుడ్ బై చెప్పి టిడిపిలోకి చేరిన నేపథ్యంలో మండలంలోని పలు పంచాయతీల్లో వైసిపి చతికిలబడే అవకాశాలు లేకపోలేదు.ముఖ్యంగా అలిమేలు మంగాపురం పంచాయతీలో గతంలో టిడిపి,వైసిపి డి అంటే డి అనే రీతిలో పరిణామాలు కొనసాగిన అది నేడు తలకిందులైంది. గ్రామ సర్పంచ్ శిరీష శ్రీనివాసులు రెడ్డి వైసీపీని వీడి టిడిపిలో చేరడంతో అక్కడ వైఎస్ఆర్సిపి పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలినట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

అయితే ఏఎం పురంలో సర్పంచ్ వారి అనుచరులు టిడిపి తీర్థం పుచ్చుకోవడం అక్కడ కొంతమంది టిడిపి నాయకులకు మింగుడు పడని పరిస్థితి ఏర్పడింది. ఏది ఏమైనా మరికొన్ని పంచాయతీలో కూడా వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు పెరిగే అవకాశాలు లేకపోలేదని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ టిడిపి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్గా శంకర్ రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేయడంతో ముందు ముందు టిడిపి మరింత బలపడే అవకాశాలు ఉందనే చెప్పాలి.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హేమలత, టిడిపి మండలాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు పరమశివం,మండల నాయకుడు మురళి( చికెన్ చిన్న) పాల్గొన్నారు.

# అంగన్వాడీలో బ్యాగులు, బిస్కెట్ల పంపిణీ



సోమల, ఆగస్టు 7

జాతీయ చేనేత వారోత్సవాల్లో భాగంగా అంగన్వాడీ పిల్లలకు స్థానిక చేనేత కార్మిక యూనియన్ నాయకులు బ్యాగులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. గురువారం జాతీయ గ్రామీణ సాక్షరతా మిషన్, న్యూఢిల్లీ వారి సహకారంతో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పంపిణీ కార్యక్రమానికి చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల వాసు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ముష్టూరు రామ్మోహన్ సహాయ సహకారాలతో చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు మురళి కందూరు, తమ్మి నాయునిపల్లి, పేగలవారిపల్లి, బాలేపల్లి గ్రామపంచాయతీలోని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు బ్యాగులు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు మురళి మాట్లాడుతూ చేనేత వారోత్సవాలు నిర్వహించుకునేందుకు తామెంతో సంతోషిస్తున్నామన్నారు. విద్య పిల్లలకు చాలా అవసరమని తెలిపారు. నర్సరీ స్థాయి నుంచి పిల్లలకు బలమైన పునాది కల్పించాలన్న ఉద్దేశంతోనే విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశామన్నారు. ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో విద్యలో బాగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు మురళీకృష్ణ, తులసి రామ్, గౌరీ, అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

సోమల ఫోటో రైటప్ 1 : చేనేత యూనియన్ బ్యాగ్లతో విద్యార్థులు, తల్లిదండ్రులు

# లక్కనపల్లి లో టి.డి.పి.కార్యకర్త గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న, మండల అధ్యక్షుడు కిషోర్ గౌడ్, రాష్ట్ర నాయకుడు రఘు చంద్ర గుప్త.

బైరెడ్డిపల్లి ఆగస్టు 7



లబైరెడ్డిపల్లి మండలంలోని లక్కనపల్లిలో గురువారం టి.డి.పి.కార్యకర్త నారాయణ వారి నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కిషోర్ గౌడ్, రాష్ట్ర నాయకుడు రఘు చంద్ర గుప్త పాల్గొని నారాయణకు శుభాకాంక్షలు తెలిపారు. నారాయణ అతిథులను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# బాల్య వివాహ నిరోధక చట్టంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

### ౨-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు,ఆగస్టు7( న్యూస్,)బాల్యవివాహాలవల్లకలిగేదుష్ఫలితాలుఅత్యంతప్రమాదకరమైనది అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు గురువారం పట్టణంలోని నాగయ్య కళాక్షేత్రం లోజిల్లా బాలల పరిరక్షణ సమితి మహిళ అభివృద్. శిశు సంక్షేమ శాఖ ప్రపంచ తల్లిపాల పోషణ వారోత్సవాల, పిసి %ఔ% పి ఎన్ డి టి చట్టం.ఇతర మహిళా, శిశు సంబంధితచట్టాలపైఅవగాహనకార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు, ఐ సి డి ఎస్ పి డి వెంకటేశ్వరి, బాలల సంరక్షణ అధికారి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహాలు, కౌమార దశ గర్భధారణలు, బాల్య లైంగిక వేధింపులు, బాల్య అక్రమ రవాణా, మత్తుపదార్థాలదుర్వినియోగంబాలకార్మికులప్రభావితప్రాంతాలనుగుర్తించేందుకుసర్వేలు నిర్వహించాలి. అందుకు, మెడికల్ సిబ్బంది, ఐ సి డి సిబ్బంది, మహిళా పోలీసులు టీంగాఏర్పడిపైకార్యక్రమాలను అరికట్టాలనితెలిపారు,అత్యంత ప్రమాదకర ప్రాంతాలను మ్యాప్ చేసి, ఆ ప్రాంతాలలో తక్షణ చర్యలు చేపట్టాలి. గ్రామస్థాయిలో బాల సంక్షేమ మరియు పరిరక్షణ కమిటీ సమావేశాలు నిర్వహణ ప్రతి నెలా మొదటి మరియు మూడవ శుక్రవారం గ్రామ/వార్డు స్థాయిలో బాల సంక్షేమ పరిరక్షణ కమిటీ, బాల్యవివాహ నిరోధక మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశాలునిర్వహించాలి.ఈ సమావేశాల మినిట్స్‌ను జిల్లా బాల పరిరక్షణయూనిట్‌కు డి సి పియుసమయానుకూలంగా సమర్పించాలి. మహిళా పోలీసులుకచ్చితంగాబాలసంరక్షణకేంద్రాలుమరియు పాఠశాలలు సందర్శనవెల్ఫేర్ మరియు విద్యాశాఖల ద్వారా నడుపబడే బాల సంరక్షణ కేంద్రాలు, వసతి పాఠశాలల్ని క్రమంతప్పకుండాసందర్శించాలి.బాలల రక్షణ కోణంలో భద్రమైన మరియు అసురక్షిత స్పర్శలపై అవగాహన కార్యక్రమాలునిర్వహించాలి.బాలల అక్రమ రవాణా, లైంగిక వేధింపులపై నిఘాబాలల అక్రమ రవాణా లైంగిక వేధింపుల నివారణపై నిత్యం నిఘా ఉండాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పోషక ఆహార లోపంతో సరైన బరువు లేకుండా ఉన్న పిల్లలను గుర్తించి. వారికి మంచి పౌష్టికాహారం అందజేయాలని ఆదేశించారు. మాతృ గర్భంలో బిడ్డ ఎదుగుతున్న దశలోనే పోషక ఆహారం పై దృష్టి పెట్టాలని, అందుకు ఐసిడిసి అధికారులు గర్భిణీలకు సూచనలు సలహాలు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఉద్యమ రిజిస్ట్రేషన్ పై అవగాహన.సదస్సు..

### అవగాహన కల్పించిన ఐపిఓ కే సామ్యూల్.. పాల్గొన్న వివోఏలు.

మనుబోలు. 7.8.2025. నెల్లూరు జిల్లా మనుబోలు మండల పరిషత్ కార్యాలయం నందు జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఉద్యమ రిజిస్ట్రేషన్ పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పరిశ్రమల ప్రోత్సాహక అధికారి కే. శామ్యూల్ మాట్లాడుతూ లబ్ధిదారులు బ్యాంకు రుణాలు పొందాలన్న, గవర్నమెంట్ ఆక్షన్ లో పాల్గొనాలన్న, సబ్సిడీలు మీకు రావాలన్న గాని ఈ ఉద్యమ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని మేము మీకు ఉద్యమ రిజిస్ట్రేషన్ ను ఇక్కడే చేసి ఇస్తామని అందుకు మీరు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పాన్ కార్డు జెరాక్స్ ఇవ్వాలని చెప్పారు వాటితో పాటు మా పరిశ్రమల కేంద్రంలో పీ.ఎం.ఈ.జీ.పి. పథకం కింద ఏ ఏ పరిశ్రమలు స్థాపించుకోవచ్చు వాటికి ఎంత మేరకు సబ్సిడీ వస్తుంది అవి ఎలా అప్లై చేసుకోవాలి అనేదానిమీద లబ్ధిదారులకు అవగాహన ఏర్పరిచారు. అర్బన్ ఏరియాలో పరిశ్రమలు స్థాపించినట్లయితే 25% రాయితీ, అదే విధంగా రూరల్ ఏరియాలో పరిశ్రమల స్థాపిస్తే 35% మేరకు సబ్సిడీలు పొందవచ్చని మహిళలకు అదనంగా 5% రాయితీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మరియు అందరూ కూడా పారిశ్రామికంగా ఎదిగి ఇంకా కొద్ది మందికి ఉపాధి కల్పించాలని కోరారు. పరిశ్రమల ఏర్పాటు కొరకు సమాచారం ఇచ్చుటకు జిల్లా పరిశ్రమ కేంద్రం మీకు సహకారంగా ఉంటుందని మీరందరూ కూడా ఈ సదస్సును ఉపయోగించుకొని మీరు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ సంతోష్, పరిశ్రమల ప్రోత్సాహక అధికారి శ్రీనివాస్, నిరంజన్, వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, గౌస్ బాష, అమృల్ల,. సి. సి. లు. ప్రసన్న. రాజేశ్వరి. వి. ఓ. ఏ. లు. టి. సునీత. శేషమ్మ. ప్రసన్న. శైలజ.యం. మదన్ మోహన్. కొమరాలశ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి కృతజ్ఞతలు తెలిపిన నగరి మరమగ్గ కార్మికులు.

నగరి ఆగస్టు 7
పవర్ లూమ్ చేనేతలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న నగరి శాసనసభ్యులు గాలిబాన ప్రకాష్ 2023 వ సంవత్సరంలో నగరి గడ్డపై మా అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు పవర్లూమ్ కార్మికులకు 500 యూనిట్లు విద్యుత్ చేనేతలకు 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇస్తామని ఇదే గడ్డమీద వాగ్దానం ఇవ్వడం జరిగింది దానిని కూటమి ప్రభుత్వం అమలు చేసిందని ఆ కార్యక్రమాన్ని గురువారం రోజు నగరి మున్సిపాలిటీ పరిధిలోని సత్రవాడ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ముందర లాంచనంగా చేనేత కార్మికుల హర్షధ్వానాల మధ్య నేను ప్రారంభించడం నాకెంతో సంతోషాన్నిచ్చిందని గాలి భాను ప్రకాష్ చేనేత కార్మికుల ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే గాలిబాను ప్రకాష్ పుత్తూరు సమీపంలోని మూలకోన వద్ద ఏకో టూరిజం ప్రారంభించారు. సత్రవాడలో జరిగిన చేనేత కార్మికుల ఉచిత విద్యుత్ కార్యక్రమానికి అర్బన్ రూరల్ తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు. జాతీయ చేనేత దినోత్సవం గురించి చెప్పుకోవాలంటే 2015 వ సంవత్సరం ఆగస్టు7 వ తేదీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి సంవత్సరం ఆగస్టు 7వ తేదీని చేనేత జాతీయ దినోత్సవం గా జరుపుకోవాలని అధికారికంగా ప్రకటించారు. జాతీయ చేనేత దినోత్సవం ప్రత్యేకం ఏమిటంటే స్వతంత్ర ఉద్యమానికి ముందు విదేశీ వస్తువుల బహిష్కరిద్దాం, స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దాం,అనే నినాదంతో అప్పుడే మొదలైంది అందుకే మరమగ కార్మికులకు ప్రోత్సాహకాలిస్తూ ఈరోజు అశేష చేనేత కార్మికుల మధ్య కూటమి ప్రభుత్వం నిర్ణయం మేరకు స్థానిక శాసనసభ్యులు



గాలి భాను ప్రకాష్ 500 యూనిట్లు మరియు 200 యూనిట్లు పథకాన్ని సత్రవాడ నడిబొడ్డున లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు మరియు కార్యకర్తలు,నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## అదుపుతప్పిన గూడ్స్ వెహికల్ దగ్ధం

రేణిగుంట
శ్రీ సిటీ నుండి బెంగళూరుకు వెళ్తున్న ఈచర్ ట్రక్ తెల్లవారుజామున తిరుపతి జిల్లా రేణిగుంట మండలం మల్రిగుంట సర్కిల్ వద్ద స్కూటర్ అడ్డు రావడంతో అదుపుతప్పి ట్రక్ బోల్తా పడడంతో ఒకసారిగా మంటలు చెలరేగాయి. అతి కష్టం మీద గ్లాస్ ని పగలగొట్టి బయటకు దూకిన డ్రైవర్ ప్రాణనష్టం జరగలేదు. సంఘటనా స్థలానికి పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు...



## ప్రభుత్వ ఉపాధ్యాయుడు పై ఫోక్సో కేసు

/బాలాయాపల్లి :
తిరుపతి జిల్లా బాలాయాపల్లి మండలం జయంపు ఎస్ సి కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అనగాని చిన్న అంకయ్య అనే ఉపాధ్యాయుడిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్టు బాలాయపల్లి ఎస్సై కె. గోపి తెలిపారు పాఠశాల పని వేళల్లో ఆయన మద్యం తాగి విధులకు వస్తూ, విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని ఎంఈఓ 2 ప్రదీప్ కుమార్ కు విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎంఈఓ 2 ప్రదీప్ కుమార్ విచారణ చేపట్టి ఇచ్చిన వివరాల మేరకు ఉపాధ్యాయుడు చిన్న అంకయ్య పై ఫోక్సో కేసును నమోదు చేశామని ఎస్సై తెలియజేశారు.



## చీఫ్ సెక్రటరీతో పాటు నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ తో ఎమ్మెల్యే సోమిరెడ్డి భేటీ

మనుబోలు. 7.8.2025.
విజయవాడలో నేషనల్ హైవేస్ చీఫ్ జనరల్ మేనేజర్ %ఌ% రీజినల్ ఆఫీసర్ ఆర్కే సింగ్ తోగురువారం సమావేశమైన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
సాగరమాలతో పాటు బద్వేలు రహదారుల నిర్మాణం కోసం సేకరించే భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపు విషయంలో రైతులకు జరుగుతున్న అన్యాయంపై చర్చ
ముత్తుకూరు మండలం ఈపూరు వెంకన్నపాళెం, పంటపాళెం, వెంకటాచలం మండలం కురిచెర్లపాడు రైతులకు పరిహారం చెల్లింపు విషయంలో న్యాయం చేయాలని వినతి
సేకరించబోతున్న భూముల్లో చేతికందే దశలో ఉన్న పంట పూర్తయ్యేవరకు రైతులకు అవకాశం ఇవ్వాలని సూచనపరిహారం చెల్లింపు విషయంలో వ్యత్యాసాలు లేకుండా అందరికీ ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా పరిహారం చెల్లించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆర్కే సింగ్ ను కోరిన సోమిరెడ్డిఅమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ తో ప్రత్యేకంగా భేటీ అయిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
ముత్తుకూరు మండలం నేలటూరు పంచాయతీకి సంబంధించి పునరావాస కాలనీల నిర్మాణంపై ప్రత్యేకంగా చర్చ మాదరాజు గూడూరు వద్ద నేలటూరు ప్రధాన గ్రామం కోసం చేపట్టిన ఆర్%ఌ%ఆర్ కాలనీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వావిలేటిపాడు వద్ద నేలటూరుపాళెం ఆర్%ఌ%ఆర్ కాలనీ నిర్మాణ పనుల నేలటూరు ఎస్సీ కాలనీకి స్థల కేటాయింపు తదితర అంశాలపై చర్చ



## చేనేత కార్మికుల దినోత్సవ కార్యక్రమంలో... రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్,

శ్రీకాళహస్తి ఆగస్టు 07 :చేనేతకార్మికులదినోత్సవం పురస్కరించుకొని శ్రీకాళహస్తిలోని భాస్కర్ పేట నందు చేనేత కార్మికులు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో పీఎం నరేంద్ర మోడీ సీఎం చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి క్షీరాభిషేకం అభిషేకం నిర్వహించారు, చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు 200యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంపై చేనేత కార్మికులు బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల కష్టాలను అర్థం చేసుకొని చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందజేస్తున్నట్లు కోటమి ప్రభుత్వం ప్రకటించడంపై సర్వత్రాహర్షం వ్యక్తం చేస్తున్నామని, ఇక అదే విధంగా చేనేత కార్మికులకు పూర్తిగా జీఎస్టీని కూటమి ప్రభుత్వమే భరిస్తుందని చెప్పడంపై కూటమి ప్రభుత్వం యొక్క పరిపాలనకు నిదర్శనం అన్నారు ఇంత మంచి పథకాలతో చేనేత కార్మికులను అభివృద్ధి చేస్తూ ఆదుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వారు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయకుమార్, పట్టణ బిజెపి మాజీ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, కూటమి నాయకులు కాసారం రమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు,




## డక్కిలి జడ్పిటిసి సభ్యురాలు కలిమిలి రాజేశ్వరి మృతి

/డక్కిలి:
తిరుపతి జిల్లా వెంకటగిరి వైసిపి సీనియర్ నాయకులు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి సతీమణి డక్కిలి జడ్పిటిసి సభ్యురాలు కలిమిలి రాజేశ్వరి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం బెంగళూరులో హాస్పిటల్లో మృతి చెందారు.
ఆమె పార్థవ దేహాన్ని గురువారం సాయంత్రం వెంకటగిరిలోని వారి స్వగృహానికి తీసుకు వచ్చిన అనంతరం శుక్రవారం వారి స్వగ్రామం డక్కిలి మండలం చాపలపల్లి గ్రామంలో అంత్యక్రియలు జరుగునని కుటుంబ సభ్యులు తెలియజేయడమైనది. ఆమె మృతి పట్ల వైసిపి నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలియచేశారు.



## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ భాధ్యతగా తీసుకోవాలి



/డక్కిలి:
తిరుపతి జిల్లా డక్కిలి మండల కేంద్రం ఎగువ మార్లగుంట గ్రామం లో మార్పు సంస్థ వ్యవస్థాపకులు చిగురుపాటి పవన్ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో నావంతుగా ప్రతి రోజూ ఒక మొక్క నాటడం లక్ష్యంగా చేసుకొని గత 46 రోజులుగా మొక్కలు నాటుతున్నానని, 47వ రోజు ఎగువ మార్లగుంట గ్రామం లో మొక్కలు నాటడం జరిగిందని, ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో నాతో భాగమైన ప్రతి ఒక్కరికి మరియు మార్పు సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరిగుంట మస్తాన్, పల్లిపాటి వెంకటేష్, పల్లిపాటి జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణపై ఆటో డ్రైవర్లకు సూచనలు




రేణిగుంట
రేణిగుంట పట్టణంలో ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చూడడమే లక్ష్యంగా, ముందస్తు చర్యలో భాగంగా రేణిగుంట పట్టణంలోని మొత్తం ఆటో డ్రైవర్లను రేణిగుంట పోలీస్ స్టేషన్ వద్ద సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాజశ్రీ ఎస్ .జయచంద్ర , ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, రేణిగుంట వారు ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా, ట్రాఫిక్ రూల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా, బస్టాండ్, రైల్వే స్టేషన్‌ల వద్ద యాత్రికులతో మర్యాదపూర్వకంగా, సహనంగా వ్యవహరించాలని కోరారు. అంతేకాకుండా ఎటువంటి అనుమానస్పద వ్యక్తుల గురించి సమాచారం తెలుసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. రేణిగుంట పోలీసులు ప్రజల భద్రత కోసం అన్ని తగిన చర్యలు తీసుకుంటున్నారని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## నాలుగు పల్లెల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం

సదుం ఆగస్టు 7
పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం గొంగివారి పల్లి, అమ్మగారిపల్లి , నడిగడ్డ, చెరుకువారిపల్లె లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఎన్నికలలో సమయంలో కూటమి నాయకులు ఇంటి ఇంటికి ఇచ్చిన బాండ్లను వివరించారు. ఈ సందర్భంగా రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి బీర్ రావాలని నడిగడ్డ శివాలయంలో వైసిపి నాయకుడు పుట్ట రాజు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల వీడియోలు చూపిస్తూ చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో రాని పథకాల గురించి వివరించారు. గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమం లో పార్టీ అధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు సీఎం తిమ్మారెడ్డి, వైస్ ఎంపిపి ధనుంజయ రెడ్డి, అమరావతి పుట్రాజు, స్థానిక సర్పంచ్ లు నర్మదా నారాయణ రెడ్డి, వరలక్ష్మి, ఐశ్వర్య మునిరాజా,ఎంపిటిసిలు మంగమ్మ వాసు, ప్రచార విభాగం రాష్ట్ర కార్యదర్శి నారాయణ రెడ్డి, జిల్లా రైతువిభాగం ప్రధాన కార్యదర్శి గిరిధర రెడ్డి, యాదవేంద్ర రెడ్డి, ధనశేఖర రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటస్వామి, మండల పరిధిలలోని సర్పంచ్ లు, ఎంపిటిసిలు, వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ,పాల్గొన్నారు.

## గంజాయి మత్తుకు బానిస కావొద్దు

సదుం ఆగస్టు 7
గంజాయి మత్తుకు యువత బానిస కావద్దని సదుం ఎస్సై షేక్షావలి అన్నారు. గురువారం సదుం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తుపదార్థాల వినియోగం వాటి అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగిస్తే కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకోవాలన్నారు. మత్తు పదార్థాలకు బానిస ఐతే జీవితాలు నాశనం అవుతాయని భవిష్యత్తు అంధకారంగా మారుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటనాథరెడ్డి చిత్తూరు ఈగల్ సెల్ హెడ్ కానిస్టేబుల్ గిరిబాబు, కళాశాల అధ్యాపకులు బాలస్వామి జగదీష్, చెన్నారెడ్డి, రాజీ, వెంకట్ నారాయణ, సునీత, పద్మావతి ,శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.




## పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

సదుం ఆగస్టు 7
సదుం మండల బలిజపల్లి సబ్ స్టేషన్ లో గురువారం 5 ఎం వి ఏ కెపాసిటీ కలిగిన పవర్ ట్రాన్స్ ఫార్మర్ను ఏర్పాటు చేశారు. దీనిని చిత్తూరు ఎస్ సి ఇస్మాయిల్ చార్జ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్. ఈ ఇస్మాయిల్ మాట్లాడుతూ బలిజపల్లి సబ్ స్టేషన్ నందు అధిక లోడ్ నియంత్రణ కొరకు నూతన ట్రాన్స్ ఫార్మర్ ను రాష్ట్ర ప్రభుత్వం ఒకటిన్నర కోటి వ్యయంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ శ్రీనివాసమూర్తి, ట్రాన్స్ కో డి ఈ బాబు,డి ఈ ఈ నరేంద్ర, ఏ ఈ చంద్రశేఖర్, ట్రాన్స్ కో ఏఈ హేమచంద్ర,విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## 13 న చిత్తూరులో మామిడి రైతుల నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి

### ౧- ప్రధాన కార్యదర్శి హరిబాబు చౌదరి

పూతలపట్టు ఆగస్టు 7( న్యూస్)మామిడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా కిలో ?12 రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేయాలని జిల్లా మామిడి రైతుల హరిబాబు చౌదరి అన్నారు. శుక్రవారం చిత్తూరులో వారు మీడియాతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సంతకాల సేకరణ ఉద్యమం చేపడుతున్నట్లు తెలిపారు. మామిడి రైతుల రెండో దశ పోరాట కార్యక్రమంలో భాగంగా రూపొందించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వంగుజ్జుయజమానులకు,రాంపు నిర్వహలకు జంకుతూ ?12 చెల్లించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం వారి పట్ల దయా దాక్షిన్యాలు ఉన్నచో ?12 రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాల్సిందిగా డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సైతం ?100 కోట్ల వరకు మొట్టమొదటిసారిగా రైతులకు తోడ్పాటు ఇస్తున్నందున ప్రభుత్వం పైన అ) అదనపు భారము కూడా పడదని పేర్కొన్నారు. మామిడి రైతుల రెండో దశ ఉద్యమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 50,000 మంది రైతులతో సంతకాలు సేకరించి ముఖ్యమంత్రి కి ఈ నెలలో సమర్పిస్తామని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 13న చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జిలతో జరుగు నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మామిడి రైతులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తెలిపారు. కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి హరిబాబు. చంద్రమౌళి ,సుకుమార్,సుధా,రమణ తదితరులు పాల్గొన్నారు

